


19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 15 నవంబర్ 2025 పేజీలు 10


జూబ్లీహిల్స్ ప్రజల

# రుణం తీర్చుకుంటా

**జూబ్లీహిల్స్‌ను అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను : నవీన్ యాదవ్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజారిటీతో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఫలితాలు ప్రకటించబడిన అనంతరం యూసఫ్‌గూడ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో మీడియాతో మాట్లాడిన ఆయన, జూబ్లీహిల్స్ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని ఎప్పటికీ వమ్ము చేయబోనని స్పష్టం చేశారు. "జూబ్లీహిల్స్ ప్రజలకు పాదాభివందనం. భారీ మెజారిటీతో నన్ను గెలిపించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రజలు, కార్యకర్తల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేస్తా" అని నవీన్ యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎదుర్కొన్న కక్షపూరిత చర్యలను గుర్తుచేసుకుంటూ, "వారు కక్షపూరిత రాజకీయాలు చేశారు. కానీ నేను అలాంటి రాజకీయాలు చేయను. అందరితో కలిసి పనిచేస్తా. మా ప్రాంత అభివృద్ధికే ప్రాధాన్యం ఇస్తా" అని హామీ ఇచ్చారు. విజయం అనంతరం నవీన్ యాదవ్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఆధిక్యం పెరుగుతున్న సంకేతాలకు ఈ విజయం మరింత బలం చేకూర్చిందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా

# ధ్రువీకరణ పత్రం అందుకున్న నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎన్నికై, కాంగ్రెస్ అభ్యర్థి వీ. నవీన్ యాదవ్ అధికారుల చేతుల మీదుగా తన ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విజయోత్సాహం వ్యక్తం చేస్తూ, ప్రజల తీర్పుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఉపఎన్నికల్లో నవీన్ యాదవ్ ఆధిక్యం ప్రారంభం నుంచే స్పష్టంగా కనిపించింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో ప్రారంభమైన కౌంటింగ్‌లో మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు ఆయన ఆధిక్యాన్ని కొనసాగించారు. ఎన్నికల సంఘం ప్రకటించిన తుది ఫలితాల ప్రకారం, మొత్తం 24,729 ఓట్ల భారీ తేడాతో ఆయన విజయం సాధించారు. ఫలితాలు వెలువడిన వెంటనే కౌంటింగ్ కేంద్రంలోనే అధికారులు ఆయనకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

ఈ ఉపఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోయిన విషయం గమనార్హం. విజయం అనంతరం మాట్లాడుతూ నవీన్ యాదవ్, జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన తీర్పు స్పష్టమైనది. అభివృద్ధి-సంక్షేమాల కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తాను, అని హామీ ఇచ్చారు.

**పార్టీవారీ ఓట్ల లెక్కలు**

కాంగ్రెస్ – నవీన్ యాదవ్ : 98,988 ఓట్లు

బీఆర్ఎస్ – మాగంటి సునీత : 74,259 ఓట్లు

బీజేపీ – దీపక్ రెడ్డి : 17,061 ఓట్లు

# నెహ్రూ ఆలోచనలు-ఆశయాల బాటలో ముందుకు సాగాలి




## రాష్ట్ర మంత్రి సీతక్క

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బేగంపేట్‌లోని సెంటర్ ఫర ఏకనామిక్స అండ్ సోషల్ స్టడీస్ ఆడిటోరియంలో బాలల దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సీతక్క ।ప్రత్యేకంగా చిన్నారులతోకల్సి బేలూన్లు ఏగురవేసి,నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి, వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సీతక్క చిన్నారులమధ్య పూర్తిగా మమేకమై ఆనందాన్ని పంచుకుని,చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు స్వయంగా అందించి,వారిని ప్రేమతో దగ్గరకు చేరదీసుకుంది. ఈ కార్యక్రమంలో మహిళా కమీషన్ చైర్‌పర్సన్ నేరెళ్ళ శారద,బాలల హక్కుల కమీషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్‌రెడ్డి,ఫుడ్ చైర్మన్ సభ్యులు కె. వందనగౌడ్,ఎం. చందన,బండి ఆపర్ణ,జి.సరిత,ప్రేమలత అగర్వాల్, బి. వచన్‌కుమార్,ఎం.ఏ. ఫహీం, కార్యదర్శి అనితా రామచంద్రన్,డైరెక్టర్ శృతి ఓఝా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశ నిర్మాణానికి తన జీవితాన్నే అర్పించిన తొలి ప్రధాని నెహ్రూ త్యాగాలు,దేశాభిమానం ప్రతి భారతీయునికి ప్రేరణఅని ఆమె చెప్పారు. పదేళ్లు జైలు జీవితం గడిపి,తన సంపూర్ణ ఆస్తినే దేశానికి రాసిచ్చిన నెహ్రూగారి ఆలోచనలు,నైతిక విలువలు నేటి తరానికి మార్గదర్శకాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆట పాటలు,సాంస్కృఇక ప్రదర్శనలు ఆసక్తిగా వీక్షించి,వారి ప్రతిభను మెచ్చుకున్నారు. శిశు విహార్‌తోపాటు వివిధ అనాథ ఆశ్రమాల్లో ఉంటూ చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి సీతక్క అభినందించి,వారికి ప్రశంసా పత్రాలతోపాటు నగదును అందించారు. చిన్నారుల సంరక్షణ,రక్షణ,అభివృద్ధికోసం ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలు అమలు చేస్తోందని, అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ బోధన నుంచి పిల్లల పోషకాహారంవరకు సంపూర్ణ బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. నేటి బాలే రేపటి పౌరులని,చదువుతో ఏదుగుతూ వినయంతో మెలగాలని,ఏచిన్న కష్టానికైనా పిల్లు వెనుకడుగు వేయకుండా,సవాళ్ళను అవకాశాల్లా తీసుకుని ముందుకు సాగితేనే విజయాలు సాధ్యమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమీషన్ చైర్‌పర్సన్ నేరెళ్ళ శారద, ఆనందం,ఉత్సాహం నిండిన ఈ వేడుకల్లో చిన్నారులు,మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్జెడి మోతి డి. డబ్ల్యు.ఓ. అక్కేశ్వరరావుతోపాటు పలువురు అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు పట్టం కట్టారు

**-సిఎం రేవంత్ రెడ్డి కార్యదీక్షకు జూబ్లీహిల్స్ ఫలితం నిలువుటద్దం**

**-సమిష్టికృషితో సత్ఫలితాలు సాధించాం -విజేత నవీన్ యాదవ్‌కు అభినందనలు : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్,మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితంతో కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉంచారన్న విషయం స్పష్ట మైందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అబద్దాలు, అవా స్తవాలు, విషప్రచారాలు చేసిన పార్టీలకు జూబ్లీహిల్స్ ఓటర్లు కర్రుకాల్చి వాత పెట్టారని అన్నారు. ఇప్పటి కైనా ప్రజాతీర్పును పరిగణ నలోకి తీసుకొని తమ నోటికి తాళం వేసుకోవాలని హితవు పలికారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసి విజేత నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యదక్షతకు ఈ ఫలితం ఒక రెఫరెండమ్‌గా నిలిచిందని అన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జూబ్లీహిల్స్ ప్రజల సేవలో నిమగ్నం కావాలని ఇందుకు ప్రభుత్వం తరపున అన్నివేళలా సహకారం ఉంటుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వీలైనంత త్వరగా నెరవేరుస్తామని అన్నారు. ముఖ్యంగా తాను ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన రెహ్మత్ నగర్ డివిజన్‌లో అత్యధిక మెజార్టీ కాంగ్రెస్ కి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.అసెంబ్లీ , పార్లమెంట్, కంటోన్మెంట్, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఫలితాలే పునరావృత మవుతాయని ధీమా వ్యక్తం చేశారు.

## ఈనెల 17న ఆర్టీసి కళ్యాణ మండపంలో మీ డబ్బు-మీ హక్కు కార్యక్రమం- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః బ్యాంకుల్లో వివిధ కారణాలతో క్లెయిమ్ చేసుకోని ఆర్థిక పరమైన ఆస్తులకోసం ప్రభుత్వం కల్పించిన మూడు నెలల ప్రత్యేక కార్యక్రమం "మీ డబ్బు-మీ హక్కు"లో భాగంగా నవంబరు,17న సోమవారం చిక్కడపల్లిలోని ఆర్టీసి కళ్యాణ మండపంలో జిల్లా స్థాయి శిబిరం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోన ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు-మీహక్కు" అనే ఇతి వృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థిక పరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి 2025,అక్టోబరు,4న గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయస్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అక్టోబరు,1వ తేదినుంచి డిసెంబర్,31వ తేదివరకు మూడు నెలలపాటు కొనసాగుతుందన్నారు. క్లెయిమ్ చేసుకుని బ్యాంక్ పొదుపులు, షేర్లు,డివిడెండ్,భీమా తదితరాలకు క్లెయిమ్‌చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎల్.డి.ఎం. నరసింహమూర్తి తెలిపారు. ఆర్టీసి కళ్యాణ మండపంలో నిర్వహించే శిబిరంలో క్లెయిమ్ చేసుకుని ఆర్థిక పరమైన ఆస్తుల వాస్తవ యాజమానులు వాటిని పొందేందుకు,బ్యాంకు శాఖ,భీమా సంస్థ,మ్యూచువల్ ఫండ్స్ సంస్థ,శిబిరంలోని స్టాక్రోకరేజీ సంస్థ,ఆన్‌లైన్‌ద్వారా స్టాక్రోకర్లలో దేనినైనా సంప్రదించిఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చున్నారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకుపైగా క్లెయిమ్ చేసుకుని డిపాజిట్ల వివరాలు ఆర్.బి.ఐ.ఉద్గమ్ వెబ్‌సైట్‌ద్వారా పొందొచ్చునని ప్రకటనలో తెలిపారు.

## తిరుమలగిరి గౌతమ్ మోడల్ స్కూల్‌లో 'స్పోర్ట్స్ డే'



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం తిరుమలగిరి గౌతమ్ మోడల్ స్కూల్‌లో 'స్పోర్ట్స్ డే' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తిరుమలగిరి అసిస్టెంట్ కమిషనర్ అఫ్ పోలీస్ రమేష్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు హాజరయ్యారు. వివిధ రకాల ఆటలపోటీలలో విజేతలుగా నిలిచిన వారికీ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణని ఈ దశలోనే పెంపొందించుకోవాలని, అలానే క్రీడలు శారీరక దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేసారు. గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థుల క్రమశిక్షణని చూసి అభినందించారు. పాఠశాలలో పాఠాలనే కాక, క్రీడలని ప్రోత్సహిస్తున్న ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి గౌతమ్ మోడల్ స్కూల్ డీన్ మధుకుమార్, ప్రధానోపాధ్యాయులు కల్పన, పీటీ అభిషేక్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నవ భారత నిర్మాత రూపశిల్పి జవహర్ లాల్ నెహ్రూ : గుడ ఐలయ్య గౌడ్



కొంపల్లి మేజర్ న్యూస్ : నవ భారత నిర్మాత రూపశిల్పి జవహర్ లాల్ నెహ్రూ అని గుడ ఐలయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గుడ ఐలయ్య గౌడ్, జగదిరిగుట్ట మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఆధ్వర్యంలో భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్రీయ దళిత సేన ఓబిసి జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశంలో అనేకమైన సంస్కరణలు తొలి ప్రధానిగా సేవలందించారు. పారిశ్రామిక రంగం వ్యవసాయ రంగం విద్య రంగం ప్రజలకు అందుబాటులో తెచ్చి భారత రాజ్యాంగాన్ని తయారుచేసి ప్రతిష్టమైన లౌకిక ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేసి భారతీయుల ఐక్యతను చాటిచెప్పారని అన్నారు. బొలరంగ పరిశ్రమలు స్థాపించి పరిశ్రమల ద్వారా కోట్లాదిమంది భారతీయులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, వ్యవసాయ రంగానికి అనేకమైన ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు తాగునీరు అందించి దేశాన్ని ముందుకు నడిపించారని అన్నారు. నేటి బాలరే భావి భారత పౌరులు అని చాటి చెప్పి ప్రతి వాడికి విద్య అందాలని ప్రణాళికలు రచించి ప్రజలకు అందించారన్నారు. గ్రామాభివృద్ధి దేశ అభివృద్ధిగా భావించి పంచాయతీల ద్వారా పరిపాలన కొనసాగించారని, నాటి పరిపాలన దక్షిత నేటికీ కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు గూడ వరమ్మ, సాయి పూజ అడ్వకేట్ గడ్డమీద భాగ్య కళావతి, జయమ్మ, యాదగిరి, చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : హరిహరసుతుడు, ఆనంద చిత్తుడు అయ్యప్ప దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆకాంక్షించారు. గురువారం సాయంత్రం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బ్యాగరీ యాదగిరి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ వై.రాజన్ నంబూద్రి గురుస్వామి కరకములములచే శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ హరిహర సుతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిహర సుతుడు, ఆనంద చిత్తుడగు అయ్యప్ప స్వామి దయ, కృపా కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బొర్రా దేవి చందు ముదిరాజ్, శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ చైర్మన్ కొలన్ చంద్రశేఖర్ రెడ్డి, ఆహ్వానితులు కన్నెస్వామి బ్యాగరి వివేక్, 10వ డివిజన్ అధ్యక్షులు పి.నాగేష్ (సన్నీ), సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్, జగన్, దుర్గయ్య, సాంబశివారెడ్డి, బొబ్బ శ్రీనివాస్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కనకదుర్గమ్మ అమ్మవారి కోష్ట విగ్రహాలు దెబ్బతిన్న కారణంగా కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో ఉన్నటువంటి కోష్ట విగ్రహాలకు ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి గురు స్వామి, గ్రామ పెద్దలు లీడర్ కొలన్ నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పద్మమ్మ ఆధ్వర్యంలో అమ్మవారి కోష్ట విగ్రహాలకు శుక్రవారం కళావాహన కార్యక్రమం చేయడం జరిగింది. దెబ్బతిన్న విగ్రహాలను తొలగించి నూతన విగ్రహాలు ప్రతిష్టించడం జరుగుతుందని కొలన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బొర్రా అశోక్, బొర్రా చందు, గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## ట్రావెల్స్ ఏజెన్సీ ఆపరేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన నార్త్ జోన్ డి.సి.పి. ఎస్. రశ్మి పెరుమల్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఆదేశాలమేరకు నార్త్ జోన్ డి.సి.పి. పరిధిలోగల ట్రావెల్ ఏజెన్సీ ఆపరేటర్లతో శుక్రవారం తన కార్యాలయంలో డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ ప్రత్యేకంగా కోఆర్డినేషన్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సి.పి. రాశ్మి పెరుమల్ మాట్లాడుతూ ట్రావెల్ ఏజెన్సీ యాజమాన్యాలు తమ వాహనాల్లో అక్రమ రవాణా,అక్రమ కార్యకలాపాలకు పాల్పడినట్లయితే,అట్టి ట్రావెల్‌లమీద కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ట్రావెల్ ఏజెన్సీల ఆపరేటర్లు ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహారించకుండా,ప్రయాణికులను సురక్షితంగా వారి స్వస్థలాలకు తరలించాలని,నిర్లక్ష్యంగా విధులు నిర్వహించడంవల్ల ఘోర ప్రమాదం చోటుచేసుకుంటుందని,ట్రావెల్ ఏజెన్సీ ఆపరేటర్లు, యాజమాన్యాలుకూడా నిత్యం అప్రమత్తంగా ఉంటూ,ఏలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జోన్ అదనపు డి.సి.పి.,ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు,50 ట్రావెల్స్ ఏజెన్సీల ఆపరేటర్లు,యాజమాన్యాలు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌కు అభినందనలు తెలిపిన నాగార్జునరెడ్డి



వెంగళరావునగర్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో వెంగళరావునగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఓట్ల లెక్కింపు జరిగిన యూసుఫ్ గూడ కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో శుక్రవారం ఫలితాలు వెలువడిన వెంటనే దేవిరెడ్డి నాగార్జునరెడ్డి నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నాగార్జునరెడ్డితోపాటు జి.సోమ తదితరులు కూడా నవీన్ యాదవ్‌కు అభినందనలు అందజేశారు.

### ప్రజల నమ్మకానికి ఈ విజయం నిదర్శనం - పులిపాటి రాజేశ్ కుమార్



చార్మినార్, మేజర్ న్యూస్:జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చారిత్రాత్మక విజయం సాధించడ హర్షణీయమని టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ పులిపాటి రాజేశ్ కుమార్ పేర్కొన్నారు. ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త గెలుపుగా భావిస్తున్నామని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ, కార్పొరేషన్ ఛైర్మన్లు ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయడంవల్లే ఈ గెలుపు సాధ్యమైందన్నారు. పదేళ్లగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ జూబ్లీహిల్స్ అసెంబ్లీని చిన్న చూపు చూస్తూ వస్తున్న విషయాన్ని ప్రజలందరూ గమనించి కాంగ్రెస్ పార్టీ తోనే ఈ నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని నమ్మడం వల్లే ఇంతటి విజయం కాంగ్రెస్ సొంతం చేసుకొందని ఆయన వెల్లడించారు. ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీపై ప్రజలు పెట్టుకొన్న నమ్మకానికి నిదర్శనమన్నారు.

జవహర్ లాల్ నెహ్రూ కు ఘన నివాళ్లులు

మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రు జయంతిని పురస్కరించుకొని బహదూర్పురం లోని నెహ్రు జూలోజికల్ పార్క్ లో గల పండిట్ నెహ్రు విగ్రహానికి కాంగ్రెస్ నేత పులిపాటి రాజేశ్ కుమార్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాలనుండి వోచిన చిన్నారులకి చాక్ లెట్లు పంచి బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కన్నయ్య లాల్, ఇక్బాల్, జబ్బార్, భారీ ఖాన్, భాను చదర్, నసీర్ ఫరూక్, జ్యోతి శెట్టి, అహ్మద్, అష్ఫాక్ తో పాటు అసిస్టెంట్ కాన్సెర్వేటర్ అఫ్ ఫారెస్ట్ ధర్శోభ, జూ పార్క్ సిబ్బంది పాల్గొనడం జరిగినది. ఇదిలావుంటే ప్రతి యేటా లాగే ఈ సారి కూడా నెహ్రు జూలోజికల్ పార్క్ అధికారులు, సిబ్బంది నెహ్రు జయంతిని మర్చిపోవడన్ని తీవ్రంగా వారు ఖండించారు. కానీసం విగ్రహాన్ని శుభ్రపరచడలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ సంబురాలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుధుంబి మోగించడం తో జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ అభిమానులు సంబురాలు చేసుకున్నారు. మొదట నుంచి దూకుడు స్పష్టంగా కనిపించింది. వరుస రౌండ్ల లెక్కింపులో ఆధిక్యం గణనీయంగా పెరగడంతో పార్టీ విజయానికి రంగం సిద్ధమవుతున్నట్లైంది. భారీ మెజార్టీ గా కాంగ్రెస్ దూసుకెళ్ళిన తరుణంలో జూబ్లీహిల్స్ లో, గాంధీ భవన్‌లో. నగరం లో వివిధ ప్రాంతాలలో, ర్నగ్రం లో పలు ప్రాంతాల్లో సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు జయగర్జనలు చేస్తూ సంబరాల్లో మునిగిపోయాయి. డప్పులు, పటాకులతో వాతావరణం సందడి సందడి అయింది. యూసఫ్ గూడ లో నవీన్ యాదవ్ కార్యాలయం వద్ద కూడా కార్యకర్తల ఆనందోత్సాహం ఉత్సవంలా మారింది.

# బాక్స్ డ్రైనేజీ నిర్మాణంతో వరద నీటి సమస్యకు చెక్ : కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బాక్స్ డ్రైనేజీ కాలువ నిర్మాణంతో వరద నీటి సమస్య శాశ్వత పరిష్కారం లభిస్తుందని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆమె, మౌలాలి డివిజన్ హనుమాన్ నగర్ లో సుమారు రూ 98 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే బాక్స్ డ్రైన్ పనులను ప్రారం భించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ మాట్లాడు తూ, గత మూడు సంవత్సరాల క్రితం కాలనీ వాసుల అభ్యర్థన మేరకు హనుమాన్ నగర్ స్మశానం వెనుక నుండి బండ చెరువు వరకు బాక్స్ డ్రైన్ కావాలని తాను అప్పటి కమిష నర్ ను, మేయర్ ను,జోనల్ కమిషనర్లను కలిసి కోరడం జరిగిందన్నారు. ఆ తర్వాత ఎస్ ఎన్ డీపీ అధికారులు రావడంతో తాను, ఏఈ మధురిమ, స్థానిక ప్రజలతో కలిసి సర్వే నిర్వహించామని కార్పొరేటర్ తెలిపారు. తాను అందజేసిన ప్రతిపాదనలతో పాటుగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహా కారంతో గ్రేటర్ మేయర్, కమిషనర్ జీహె చ్ఎంసీ నిధులు మంజూరు చేశారని చెప్పా రు. ఈ నిధులతో బండ చెరువు నుండి ఆర్టీ సీ కాలనీ వరకు ఎస్ఎన్ డీపీ వారు తొలి విడుతగా సుమారు 1 కోటి 70 లక్షలు రూపా యల నిధులు కేటాయించారని ఆమె తెలిపా రు. ఆ తర్వాత జిహెచ్ఎంసి నిధులతో ఆర్టీసీకాలనీ మెయిన్ రోడ్డు నుండి హనుమా న్ నగర్ స్మశాన వాటిక వరకు ఇది వరకున్న పురాతన నాలాను తొలగించి, ఇదే స్థానంలో బాక్స్ డ్రైన్ పనుల కోసం నిధులు మంజూరు చేశా రని తెలిపారు. తను కార్పొరేటర్ అయి న తర్వాతే హనుమాన్ నగర్ మెయిన్ రోడ్డు, హనుమాన్ నగర్ స్మశాన వాటికలో అభివృద్ధి పనులు, పైప్ లైన్ నిర్మాణ పనులు, ఇంకా స్మశాన వాటిక ముందు రోడ్ల నిర్మాణ పనుల ను పూర్తి చేశానని ఆమె చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా ఉన్న సమస్య అయి న బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులను తాను ఇప్పుడు ప్రారంభించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక మహిళలు శశి యాద వ్, సాయియాదవ్, బిజెపి నాయకులు ప్రసా ద్ చౌదరి, శ్రీనివాస్ యాదవ్, నటరాజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వ స్ఫూర్తిని చాటిన గీతం బీ-స్కూల్ విద్యార్థులు - నల్లగండ్లలోని శిశు మంగళ్ అనాథాశ్రమ విద్యార్థులతో ఆహ్లాదంగా ఓ రోజు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి :ప్రతి యేడాది మాదిరే, ఈసారి కూడా 'జాయ్ ఆఫ్ గివింగ్' (ఇవ్వడంలోనే ఆనందం) పేరిట నల్లగండ్లలోని శిశు మంగళ్ అనాథాశ్రమ విద్యార్థులను గీతంకు ఆహ్వానించి, రోజంతా వారిలో ఉత్సాహాన్ని నింపడమే గాక,దయ, దాతృత్వ స్ఫూర్తిని చాటారు. వారిలో కొంగొత్త ఆశలను రేకెత్తించారు.బాలల దినోత్సవాన్ని శుక్రవారం గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాదు విద్యార్థులు వినూత్నంగా నిర్వహించారు. శిశు మంగళ్ కు చెందిన ముగ్గురు స్వచ్ఛంద సేవకుల నేతృత్వంలోని 47 మంది బాలలను ఎంబీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు గీతం ప్రాంగణానికి ఆహ్వానించి ,వారితో కలిసి ఆనందంగా, వినోదాత్మకంగా, అర్థవంత మైన కార్యక్రమాలతో రోజంతా గడిపారు. ఆ బాలల కోసం ఆకర్షణీయమైన ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఎంబీఏ విద్యార్థులు నిర్వహించారు. తాము అనాథలం కాదు, మనకోసం ఎందరో ఉన్నారనే ఐక్యతా వాతావరణాన్ని సృష్టించడమే గాక, వివిధ పోటీలలో గెలుపొందిన వారందరికీ ఆకట్టుకునే బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఎంబీఏ విద్యార్థులలో సానుభూతి, సామాజిక బాధ్యత, నాయకత్వం యొక్క విలువలను పెంపొందించడానికి తోడ్పడింది. వారు తమ ఆదర్శనీయమైన పనులు, సంభాషణల ద్వారా సానుకూలతను ప్రేరేపించడమే గాక, సమాజాభివృద్ధికి గీతం యొక్క నిరంతర నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావుబీ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మబీ బీ-స్కూల్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా పాల్గొని, విద్యార్థుల చొరవను ప్రశంసించారు. ఇంత మంచి సంప్రదాయాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నందుకు అభినందించారు. కీలకమైన నాయకత్వ లక్షణం– కరుణ యొక్క ప్రాముఖ్యతను వారు ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ 'జాయ్ ఆఫ్ గివింగ్' కార్యక్రమాన్ని జీఎస్ బీ అధ్యాపకురాలు డాక్టర్ నాగప్రియ, విద్యార్థి నిర్వాహకులు దీక్ష, షేక్ అంజుమా తో కలిసి సమన్వయం చేశారు. బాలల సంక్షేమం, విద్య పట్ల గీతం యొక్క అచంచల మైన అంకితభావంలో భాగంగా, శిశు మంగళ్ బాలలందరికీ స్వెట్టర్లు, స్టేషనరీ, టీ-షర్టులను పంపిణీ చేశారు. దీనికి అదనంగా, విద్యార్థులు, అధ్యాపకులు కలిసి సమిష్టిగా లక్ష రూపాయలను విరాళంగా అందించారు. ఇది అర్థవంతమైన, స్థిరమైన సమాజ కార్యక్రమాల ద్వారా యువ జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేయాలనే గీతం లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోంది.

# ఆనందం..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బీహార్ లో వెలువడిన అసెంబ్లీ ఫలితాల గురించి బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి ఆనందం వ్యక్తం చేశారు. 243 సీట్లు కలిగిన బీహార్ అసెంబ్లీ లో 200 కు పైగా సీట్లు గెలుచుకుంటున్న ఎన్డీయే కూటమి రానున్న రోజుల్లో ఇంకా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మలేదని , రాహుల్ చెబుతున్న వోట్ చోరీ నీ నమ్మ లేదని ఆమె అన్నారు. మోదీ , నితీష్ జోడీ ని బీహార్ ప్రజలు విశ్వసించారు అని, అక్కడ కార్యకర్తలు కష్ట పడి పని చేశారని గీతా మూర్తి అన్నారు. ఇక పైన దేశమంతా కాషాయం జెండా రెప రెప లాడుతుందని గీతా మూర్తి ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీహార్ ప్రజలకు ధన్య వాదాలు తెలిపారు.

# ప్రత్యేక ప్యాంక్రియాటిక్ క్లినిక్‌లను ప్రారంభించిన మెడికవర్ హాస్పిటల్స్

**- ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ఒక "సైలెంట్ కిల్లర్". - ముందస్తుగా గుర్తించడం ఒక్కటే ప్రాణాలను కాపాడే మార్గం**




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో: తెలంగాణలో ముఖ్యంగా 35 మరియు 50 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులలో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కేసులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని మెడికవర్ హాస్పిటల్స్ తెలిపింది. "సైలెంట్ కిల్లర్" అని పిలువబడే ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ తరచుగా దాని ప్రారంభ దశల్లో స్పష్టమైన లక్షణాలను చూపించదు, సకాలంలో రోగ నిర్ధారణ చాలా సవాలుగా మారుతుంది. తెలంగాణలో, ఆధునిక నిశ్చల జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారాలు, ఊబకాయం, మధుమేహం, ధూమపానం మరియు మద్యపానం వంటి అంశాలు పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. అదనంగా, దాదాపు 80% మంది రోగులు చివరి దశలో మాత్రమే వైద్య సంరక్షణను కోరుకుంటారు, ఇది చికిత్స ఫలితాలను గణనీయంగా ప్రభావితం చేస్తుంది.

పెరుగుతున్న ఈ ఆందోళనకు ప్రతిస్పందనగా, మెడికవర్ హాస్పిటల్స్ ప్రత్యేక ప్యాంక్రియాటిక్ క్లినిక్‌లను ప్రారంభించింది. ఈ క్లినిక్‌లు గ్యాస్ట్రోఎంటరాలజీ, ఆంకాలజీ మరియు హెపాటో-ప్యాంక్రియాటో-బిలియరీ సర్జరీ నుండి నిపుణులను కలిపి సమగ్ర సంరక్షణను అందిస్తాయి. మల్టీడిసిప్లినరీ బృందంలో ప్రముఖ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు డాక్టర్ కృష్ణగోపాల్ భండారి, డాక్టర్ సంతోష్ ఎం. నారాయణ్కర్ మరియు డాక్టర్ అజయ్ శేషరావు షిండే ఉన్నారు, వీరు ముందస్తు రోగ నిర్ధారణ మరియు అధునాతన చికిత్స ప్రణాళికలో కీలక పాత్ర పోషిస్తారు. మెడికోవర్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ పవన్ అడ్డాల మాట్లాడుతూ, "యువతలో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కేసులలో గణనీయమైన పెరుగుదల ఉంది. ఈ వ్యాధి దాని ప్రారంభ దశలో లక్షణాలను చూపించదు మరియు లక్షణాలు కనిపించిన తర్వాత, క్యాన్సర్ ఇప్పటికే పురోగమించి ఉంటుంది. మధుమేహం, ఊబకాయం లేదా కుటుంబ చరిత్ర ఉన్న వ్యక్తులు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలని కూడా ఆయన అన్నారు."

## ఘనంగా లావిక్స్ ఆన్ లైన్ షాపింగ్ వెబ్ సైట్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: విద్యార్థులు, యువతను దృష్టిలో ఉంచుకొని సరికొత్త డిజైన్లలో ఉత్పత్తులు ఉంటాయని లావిక్స్ ఫౌండర్ సిద్దార్థ్ అన్నారు. కొండాపూర్ లోనీ ఉత్సవ్ బ్యాంకెట్ హాల్ లో లావిక్స్ ఆన్ లైన్ షాపింగ్ వెబ్ సైట్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లావిక్స్ వెబ్సైట్ అందరికి అందుబాటు లో సరికొత్త డిజైన్లలో టి షర్ట్స్ లభిస్తాయని అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14 తేదీన కొత్త కొత్త ప్రీమియం బ్రాండ్ లను మార్కెట్ లోకి ప్రవేశపెడుతామని తెలిపారు ఏదైనా కొత్తగా ఉండాలనే ఆలోచనతో సుదీర్ఘంగా ఆలోచించి ఈ రంగాన్ని ఎంచుకోవడం జరిగిందనీ, దీనికి కుటుంబ సభ్యులు, స్నేహితులు తమ తోడ్పాటును అందించారని, వారి సపోర్ట్ మరువలేనిదని పేర్కొన్నారు. తమను ఎంకరేజ్ చేసిన ప్రతీ ఒక్కరికీ రుణపడి ఉంటామని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూట్యూబర్ సర్కాస్టిక్ సాయి పాల్గొని ఆయన మాట్లాడుతూ లావిక్స్ టీ షర్ట్ బ్రాండ్ ఓవర్ సైజ్ ఎంతో కంఫర్టబుల్ ఉంటుందని అన్నారు. యువత కొత్త, కొత్త ఆలోచనలతో ముందడుగు వేయాలని సూచించారు. అందరూ ఉద్యోగాల వైపు కాకుండా కొత్త ఆలోచనలు చేస్తూ ఆవిష్కరణలు చేయాలని కోరారు. లావిక్స్ ఆన్ లైన్ షాపింగ్ కు మంచి ఆధరణ లభించాలని ఆకాంక్షించారు ఇ కార్యక్రమంలో బొడ్డు సిద్దార్థ, బొడ్డు సురేంద్ర బాబు,నిఖిల్ ఈవెంట్స్ అధినేత నిఖిల్, నిధి జైన్ పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE I-ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-I ADDITIONAL JUDICIAL MAGISTRTE OF FIRST CLASSS, MAKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA**

OS. No. 886 OF 2025

BETWEEN:

1. Sri. Choudaboina Prasad and another ...Plaintiffs

and

1. The Tahasildar and another ...Defendants

To,

All concerned in the above-mentioned Case

The plaintiffs herein have filed the above suit in O.S. No. 886 of 2025 on the file of the Hon'ble I-Additional Junior Civil Judge-cum-I Additional Judicial Magistrate of First Class, Malkajgiri District At;Kushaiguda, seeking a declaration that the plaintiffs are the legal heirs of the deceased persons mentioned in the plaint. The said suit is posted on 08-12-2025 for calling objections, if any, from all concerned persons in respect of the said declaration sought by the plaintiffs. Therefore, all concerned persons are hereby put on notice to appear before the Hon'ble Court on 08-12-2025 at 10:30 A.M. either in person or through an advocate and to file their objections, if any, opposing the claim of the plaintiffs. Failing which, the Hon'ble Court may be pleased to proceed ex parte and pass appropriate orders on the basis of the material available on record.

(By the Order of the Hon'ble Court)

Place: Malkajgiri

Date: 00/11/2025

**REDDABOINA THIRUPATHI**

Advocate

# లింగంపల్లి,పాపిరెడ్డి కాలనీ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు...

## పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : నేటి బాలలే రేపటి పౌరులని, బాల బాలికల బంగారు భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు.లింగంపల్లి ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు పిల్లలంటే చాలా ఇష్టమని అందుకే ఆయన పుట్టినరోజు సందర్భంగా చిల్డ్రన్స్ డే ను జరుపుకుంటారు అన్నారు. నెహ్రూ కి పిల్లలు అంటే చాలా ఇష్టమని నేటి బాలలే రేపటి పౌరులు అనే లక్ష్యంతో పిల్లల అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని అన్నారు.అనంతరం పాపిరెడ్డి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మదర్ సేవ సమితి చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ శేరిలింగంపల్లి ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పాపిరెడ్డి నగర్ ఎంపిపియస్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, వీరేశం, శ్రీనివాసలు సుమలత, విమల కుమారి స్థానిక నాయకులు ప్రభాకర్ రెడ్డి, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, కే రమేష్, కుమార్, ప్రవీణ్, దామోదర్, నర్సింహా, రాజు, మల్కయ్య, నర్సింహా, నాందేవ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్సిఐ లో నవంబర్ 19 నుండి మైనింగ్‌పై మూడు రోజుల జాతీయ సదస్సు

## డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో ఈ నెల 19 నుండి 21 వరకు మూడు రోజులపాటు జరగబోయే జాతీయ మైనింగ్ సదస్సులో "ఆపరేషనల్ ఎక్సలెన్స్ ఇన్ మైన్స్ త్రూ ఇన్నోవేటివ్ టెక్నాలజీ" విషయమై మైనింగ్ నిపుణులు, ఇంజనీర్లు, సెక్యూరిటీ అధికారులు పాలసీ మేకర్స్ పాల్గొంటారని కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు తెలిపారు. మైనింగ్ హెడ్ కె.జె. అమరనాథ్, ఫాకల్టీ ఎల్. కృష్ణతో శుక్రవారం 14-11-2025న కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్షించిన అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీతో మైనింగ్ కార్యకలాపాల్లో భద్రతను పెంచడంతో పాటుగా మైనింగ్ ఉత్పాదకతను పెంచడం, డిజిటల్ సాంకేతికతలను సమర్థవంతంగా ఎలా ఉపయోగించాలో సదస్సులో చర్చిస్తారని డాక్టర్ రామేశ్వర్ రావు తెలిపారు.

రియల్‌టైమ్ మానిటరింగ్ సిస్టమ్స్, ఆటోమేషన్, డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్ ఆధారిత పర్యవేక్షణ వంటి ఆధునిక సాంకేతిక విధానాలతో పాటుగా స్మార్ట్ మైనింగ్ పరిష్కారాల అమలు, ప్రమాదాల గుర్తింపు, ఆపరేషనల్ రిస్క్ లను తగ్గించడం తదితర మైనింగ్ విషయాలపై సీనియర్ మైనింగ్ అధికారులు, మైనింగ్ ఇంజనీర్లతో సదస్సులో చర్చలుంటాయన్నారు. డిజిటల్ నైపుణ్యాల ద్వారా మైనింగ్ రంగ%శీ%లో సాధించినవాటితో పాటుగాటెక్నాలజీ వినియోగంతో ఇంకా సాధించాల్సిన



వాటిపై చర్చిస్తారన్నారు. మైనింగ్ సెక్టార్ లో అంతర్జాతీయ%శీ%గా అమలవుతున్న ఉత్తమ విధానాలపై నిపుణుల పవర్ పాయింట్ ప్రెసెంటేషన్స్ లో స్మార్ట్ మైనింగ్, డ్రోన్లు, లైడర్ల వినియోగం , జియో ఇన్ఫర్ మిషన్, సైబర్ సెక్యూరిటీ విషయాలు కూడా ఈ మూడు రోజుల సదస్సులో చర్చకు వస్తాయని డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్ రావు తెలిపారు

ఈ జాతీయ సదస్సులో ప్రభుత్వ ప్రైవేట్ మైనింగ్ రంగంలో పనిచేస్తున్న సిబ్బంది, ఖనిజ సంస్థల సిబ్బంది, పరిశోధనా విద్యాసంస్థలు, కన్సల్టెంట్లు టెక్నికల్ పేపర్లు సమర్పించడానికి, ప్రధాన సమస్యలపై చర్చించడానికి తమ అనుభవాలను పంచుకోవడానికి అనువైన వేదికగా ఉంటుందని డాక్టర్ రామేశ్వర్ రావు తెలిపారు.

# నవీన్ యాదవ్ గెలుపు వెనుక నిలిచిన సినీ ప్రపంచం - 25 వేల చేతుల శక్తి





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సినిమా అంటే కేవలం వినోదం కాదు లక్షల మంది కుటుంబాలకు జీవితం. ఆ జీవితాల కోసం అండగా నిలబడే వారు కొందరే. అలాంటి వారే ం తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకత్వంలో ఉన్న సినీ కార్మికులు. ఈసారి వారు ఒక్కటైన కారణం %-% ఒక యువ నాయకుడి విజయం. ఆయనే వీ. నవీన్ యాదవ్.

సీఎం రేవంత్ రెడ్డి విజన్% సినీ కార్మికుల హృదయాల్లో చిరస్థాయిగా

తెలుగు సినీ ఇండస్ట్రీని బాలీవుడ్ స్థాయికి తీసుకెళ్లాలని ప్రకటించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు, ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి జీవిస్తున్న వేలాది సినీ కార్మికులకు కొత్త ఆశను నింపాయి. సీఎం హామీలను హృదయపూర్వకంగా అభినందించేందుకు ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ వల్లభనేని, కార్యదర్శి అమ్మిరాజు, అన్ని యూనియన్లను సమన్వయం చేసి కౌన్సిల్ సభ్యులతో సిఎం ని కలవగా, అక్కడే ఒక మహత్తర నిర్ణయం తీసుకున్నారు

"జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలవాలి!"

ఎందుకు నవీన్ యాదవ్?



సినీ కార్మికుల ఆపన్నహస్తం చిన్న శ్రీశైలం యాదవ్ కుటుంబానికి 30 ఏళ్లుగా తెలుగు సినీ రంగానికి అండగా నిలిచిన చిన్న శ్రీశైలం యాదవ్ ఆయన సేవలు వేలాది కార్మికులకు ఆధారం. ఆయన కుమారుడు నవీన్ యాదవ్ పోటీ చేస్తుం డడంతో, సినీ కార్మికులు ఇది తమ కుటుంబ సభ్యుడి యుద్ధంలా భావించారు.



ఈ భావనను బలంగా కూర్చిన వ్యక్తి - అనిల్ కుమార్ వల్లభనేని.

24 క్రాఫ్ట్స్ %-% ఒక్క మాటకి ఒక్కటిగా! అనిల్ కుమార్ వల్లభనేని, కార్యదర్శి అమ్మిరాజు సమన్వయంతో 24 క్రాఫ్ట్స్ మొత్తం ఒక్కటై, కౌన్సిల్ సభ్యులు ప్రతి బూత్ వద్ద, ప్రతి గల్లీలో, ప్రతి అపార్ట్‌మెంట్‌లో ప్రచారం చేసి ఓటింగ్‌కు ప్రజలను తీసుకువచ్చారు. వారు కేవలం ప్రచారం చేయలేదు%ౌ

%"మనవాడిని గెలిపిద్దాం" అనే నమ్మకాన్ని ప్రజల్లో నాటారు.

చిత్రపురి కాలనీలో సినీ ప్రజల ఏకమతం

చిత్రపురి సొసైటీ డైరెక్టర్లు, ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సభ్యులు, మాజీ సభ్యులు స్వయంగా ముందుకొచ్చి, అక్కడి ఓటర్లకు అవగాహన కల్పించి, భారీ సంఖ్యలో ఓటింగ్ చేయించారు. ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్ కూడా పూర్తి మద్దతుతో కార్యక్రమాలకు తోడయ్యారు.

25 వేల కుటుంబాల ఆశీర్వాదం - 25 వేల మెజార్టీ!

తెలుగు సినీ ఇండస్ట్రీలోని 25,000ం సినీ కార్మికులు నవీన్ యాదవ్‌కు బలంగా నిలిచారు. ఇది కేవలం ఓట్ల సంఖ్య కాదు% ఏళ్ల తరబడి కలసి పని చేసిన కుటుంబం ఇచ్చిన ప్రేమ. అదే ప్రేమౌ అదే ఒకటైన శక్తి%ౌ% నవీన్ యాదవ్‌కు సుమారు 25 వేల మెజార్టీతో చారిత్రాత్మక విజయాన్ని సాధింపజేసింది. విజయం తర్వాత మరో పెద్ద బాధ్యత సినీ కార్మికుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి, శాశ్వత పరిష్కారాలు తీసుకురావాల్సిన కీలక బాధ్యతను ఇప్పుడు అందరూ ఏకకంఠంతో అనిల్ కుమార్ వల్లభనేని కి అప్పగించారు. కథ ముగింపు కాదు%ౌ% ఇది కొత్త ఆరంభం ఈ గెలుపు ఒక ఎమ్మెల్యే విజయం కాదు.ఇది సినీ కార్మికుల ఐక్యత%ౌ%ఇది నమ్మకం గెలిచిన కథ%ౌ%ఇది కృతజ్ఞత గెలిపించిన కథ%ౌ%ఇది ప్రేమతో గెలిచిన ఉద్యమం.

# నేటి నుంచి ఆప్ పార్టీ జాడు చాలావ్ యాత్ర ప్రారంభం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ శాఖ, నేటి నుంచి జాడు చలావ్ యాత్ర ను చేపడుతుందని పార్టీ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో శుక్రవారం వెల్లడించారు.తెలంగాణలో పార్టీ బలోపేతమే ధ్యేయంగా, ముఖ్యంగా రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి, పురపాలక, కార్పొరేషన్ ఎలక్షన్ లు, మెంబర్షిప్ డ్రైవ్, పాదయాత్రలు, పార్టీ నాయకులకి దశ దిశ నిర్దేశ చేయడం జరుగుతుందని తెలిపారు.నేటి జూబ్లీహిల్స్ ఎలక్షన్ ఫలితాల్లో అన్నింటి కన్నా డబ్బు పలుకుబడే గెలిచిందని , ప్రజలకి ఎటువంటి న్యాయం జరగలేదని తెలియజేశారు. మరో సారి పహల్గవ్, ఢిల్లీ పేలుళ్ళు అడ్డు పెట్టుకొని బీజేపీ బీహార్ లో గెలిచిందని అన్నారు. రాష్ట్ర వ్యాపితంగా జరిగే జాడు చాలావ్ యాత్రలు, అవినీతిని శుభ్రం చేద్దాం ! ప్రజాస్వామ్యాన్ని బలపర్చుదాం !! అనే నినాదం తో సాగుతుందని అన్నారు. ఈనెల 26న ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దఎత్తున కార్యక్రమామాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.బుర్ర రాముగౌడ్ మాట్లాడుతూ, హైదరాబాదులో నేడు మైలర్ దేవరపల్లిలో మధ్యాహ్నం 12 గంటలకి డాక్టర్ బేగ్ ఆధ్వర్యంలో పాదయాత్ర మొదలవుతుందని , ఇదే రోజు సాయంత్రం కుత్బుల్లాపూర్ వార్డులో వివేకానంద ఆధ్వర్యంలో పాదయాత్ర ఉంటుందని , 16న సాయంత్రం రాజేంద్రనగర్ వార్డులో మరియు జూబ్లీహిల్స్ వార్డులో హేమాజిల్లోజు విజయ్ మల్లంగి ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఉంటాయని , 17న సుధారాణి ఆధ్వర్యంలో రామంతపూర్ లో కార్యక్రమం ఉంటుందని తెలిపారు.సీనియర్ నాయకులు డాక్టర్ అన్సర్ మాట్లాడుతూ, అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలో తెలంగాణలో పార్టీ బలోపేతం పైన దృష్టి పెట్టిందని చెప్పారు.

# అంగన్ వాడి కేంద్రాలలో బాలల దినోత్సవ వేడుకల్లో ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో బాలల దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఇంద్ర హిల్స్ లోని స్నేహ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ ఎమ్. రాజు ప్రిన్సిపాల్ మమత రాజ్ ల అద్వార్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు

పాల్గోని చిన్నారులకు కేక్ కట్ చేయించి వారికీ చాక్లెట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం షంషీగూడ లోని అంగన్ వాడీ కేంద్రాలలలో పర్యటించి పిల్లలకి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా బిజెపి నాయకులకు గురుపసాద్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మేడ్చల్ జిల్లా బీజేపి స్వచ్ఛభారత్ కన్వీనర్, కెపిహెచ్బి డివిజన్ కన్వీనర్ గురు ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు, బీజేపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, బీజేపి సీనియర్ నాయకులు పేరాల శేఖర్ జి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేష్ రావు, ఆర్ఎస్ బ్రదర్స్ సౌత్ ఇండియా షాపింగ్, హానర్ వ్యవస్థాపకులైన రాజమౌళి, ధనా కార్పొరేషన్ చైర్మన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ పార్టీ పట్ల విద్యార్థి పరిషత్ నుంచి 35 సంవత్సరాలు పార్టీకి నిబద్ధతతో కృషి, ప్రజాసేవలో ఆయన చూపిస్తున్న చురుకుదనం యువ కార్యకర్తల ప్రేరణగా అనిపిస్తుందని అన్నారు. ఇలాంటి కార్యకర్తలే పార్టీని బలోపేతం చేస్తారని, ఇలాంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని ఇంకా ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకున్నారు. అలాగే గురు ప్రసాద్ కొత్తగా ప్రారంభిస్తున్న రత్నా జ్యువెలర్స్ లోగోను ఆవిష్కరించారు. శిశుమందిర్ లోని పేద విద్యానికి ఫీజు రూ.5 వేల సహకారం అందించారు.

# బిఎన్‌రెడ్డినగర్ బి.డి గార్డెన్స్ రోడ్డులో లయన్ క్లబ్ కిడ్స్ వేర్ ప్రారంభం

- ప్రారంభోత్సవంలోపాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి
- నవంబర్ 14 2025 న పుట్టిన వారికి స్టోర్ ఉన్నంత వరకు 50 శాతం రాయితీ
- రూ. 3 వేల పై చిలుకు షాపింగ్ చేసిన వారికి ఫోటో షూట్ ఉచితంగా తీయబడును
- సంస్థ ప్రతినిధులు బూడిద సాయికృష్ణ, బోలుసాని నిఖిల్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బిడిరెడ్డి గార్డెన్స్ రోడ్డులోని లయన్ క్లబ్ కిడ్స్ వేర్ అండ్ స్టూడియోను ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు బూడిద సాయి కృష్ణ, బోలుసాని నిఖిల్ కుమార్‌లు మాట్లాడుతూ పిల్లల కోసం నాణ్యమైన, ఆధునిక శైలిలోని దుస్తులను సరసమైన ధరల్లో అందించాలనే లక్ష్యంతో ఈ స్టోర్‌ను ప్రారంభించామన్నారు. నవంబర్ 14 వ తేదీన పుట్టిన వారికి స్టోర్ ఉన్నంత వరకు 50 శాతం రాయితీ ఇవ్వబడుతుందని, 3 వేల రూపాయలకు పైగా షాపింగ్ చేసిన వారికి ఫోటో షూట్ ఉచితంగా తీయబడునని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. నూతన ఫ్యాషన్ ట్రెండ్స్‌కు అనుగుణంగా అన్ని వయసుల చిన్నారుల కోసం విస్తృత శ్రేణిలో కలెక్షన్స్‌ను అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కొత్త వ్యాపారాలు ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పడతాయని, యువత వ్యాపారాల్లో ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో పాటు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెంగళరావునగర్‌లో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

## హర్షం వ్యక్తం చేస్తూ ఆనందంలో మునిగి తేలిన పార్టీ శ్రేణులు



వెంగళరావునగర్, మేజర్న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ విజయం సాధించడంతో వెంగళరావునగర్ డివిజన్‌లో ఆ పార్టీ నేతలు సంబరాలు జరుపుకొన్నారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం వెంగళరావునగర్ టీ–జంక్షన్‌లో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని, హర్షం వ్యక్తం చేస్తూ ఆనందంలో మునిగి తేలారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఇది దైవ నిర్ణయమని, ఇది నిజమైన ప్రజా సేవకునికి దక్కిన అపూర్వ విజయమని పేర్కొన్నారు. పార్టీ నాయకులు చిలకల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు విజ్ఞతతో ఓటు వేసి చారిత్రాత్మక తీర్పునిచ్చారని, సరైన నాయకునికి పట్టం కట్టారని తెలిపారు. విజయోత్సవ వేడుకల్లో నాగార్జునరెడ్డి, చిలకల వెంకటేశ్వరరావుతోపాటు పార్టీ శ్రేణులు జి.సోమ, వినయ్‌కుమార్, కేపీ ఆనంద్, శ్రీనివాస్, ఊర్మిళరెడ్డి, రవికుమార్, శౌరిరాజు, రాహుల్, నటరాజ్, వెంకట్రామిరెడ్డి, ధనుంజయరెడ్డి, రాజేశ్, శంకర్, నాయుడు, నరేశ్, రామచందర్, వంశీ తదితరులతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# జరుగుతున్న అభివృద్ధే కాంగ్రెస్ పార్టీకి బలం

- ఎవరెన్ని కుట్రలు పన్నిన నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు
- రానున్న కాలంలో ఏ ఎన్నికైన కాంగ్రెస్ పార్టీదే గెలుపు
- కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు లభించిన మద్దతు సాక్ష్యమని జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ విజయాన్ని పురస్కరించుకొని కర్మన్‌ఘాట్ చౌరస్తాలో భారీ బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఇకముందు జరిగే ఏ ఎన్నికల్లోనైనా ఘన విజయం సాధించడం ఖాయమని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలుకు బల్పం కట్టుకొని ప్రచారం చేస్తున్నారు అని కేటీఆర్ ఎగుతాలు చేశారు. మీరు ఎన్ని రకాలుగా అడ్డుపడిన ప్రజలు ఓట్ల రూపంలో తగిన బుద్ధి చెప్పారనీ అన్నారు. పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం కష్టపడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవీన్ యాదవ్ ని గెలిపించుకోవడంలో సఫలీకృతులయ్యారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు పెంచుతున్నాయని తెలిపారు.టీఆర్ఎస్ ఎంత అబద్ధాలు ప్రచారం చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాజశేఖర్ రెడ్డి ఎద్దేవా చేశారు. గ్రామపంచాయతీ, జెడ్పిటీసీ, జిహెచ్ఎంసీఎలాంటి ఎన్నికలైనా కాంగ్రెస్ గెలుపు ఖాయం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి 25 వేల పైచిలుకు మెజార్టీ సాధిస్తారని తాను ప్రచార మొదటి రోజే ప్రకటించాలని గుర్తు చేశారు. కావాలనే కొంతమంది నాయకులు విచక్షణారహిత ఆరోపణలు చేసినా, జూబ్లీహిల్స్ ప్రజలు తమ ఓట్లతో వాటిని తిప్పికొట్టారని పేర్కొన్నారు.బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు టికెట్ ఇస్తే ఆయనను "రౌడీ"గా ముద్ర వేయాలని చూసిన టీఆర్ఎస్‌కు ప్రజలు మంచి గుణపాఠం చెప్పారని రాజశేఖర్ రెడ్డి వ్యాఖ్యానించారు. కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



చిక్కడపల్లిసిటీ సెంట్రల్ లైబ్రరీ లో జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఎస్ ఆర్ రంగ నాధన్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు.జ్యోతి ప్రజ్వలన చేశారు.గ్రంధాలయ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
:ముషీరాబాద్ మేజర్ న్యూస్

# చిత్రా లే అవుట్ చిల్డ్రన్స్ పార్క్‌లో ఘనంగా చాచా నెహ్రూ జయంతి వేడుకలు

- బాల బాలికలకు చెకుముకి అవార్డులు – మెడల్స్ ప్రధానం
- మెడి కొవర్ ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃభారత దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని చిత్ర లే అవుట్ చిల్డ్రన్స్ పార్క్ లో యస్.ఆర్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ – చిత్ర లే అవుట్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ముందుగా చిత్రా లే అవుట్ అధ్యక్షులు పి. ఇంద్రసేనారెడ్డి అతిథులకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గ వర్నర్ 301 లింగ ప్రకాష్ మాట్లాడుతూ పిల్లలచే చాచా నెహ్రూ గా అభిమానింపబడే నెహ్రూ పుట్టిన రోజును దేశమంతటా బాలల దినోత్సవంగా జరుపుకుంటారని వివరించారు. రీజియన్ చైర్మన్ 9 చక్రపాణి మాట్లాడుతూ గాంధీకి అభిమాన నాయకులైన నెహ్రూ స్వాతంత్ర్య భారత ప్రధానిగా 1947 ఆగష్టు 5న బాధ్యతలు చేపట్టారని వివరించారు. అనంతరం బాల బాలికలకు చాచా నెహ్రూ చెకుముకి అవార్డులు – మెడల్స్ ప్రధానం చేశారు. ప్రపంచ మధు మేహ దినోత్సవం సందర్భంగా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మడికొవర్ ఆసుపత్రి వారిచే నిర్వహించారు. దాదాపు 150 మంది కాలనీవాసులు, వాకర్స్ వైద్య పరీక్షలు జరిపించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎలక్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 301 (2026) గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం యస్.ఆర్.ఆర్ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్, చిత్ర లే అవుట్ వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి యస్. రామచంద్రరావు కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలకు, వాకర్స్ క్లబ్ సభ్యులు, కాలనీ వాసులు, చిన్నారులకు కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. పిల్లలు స్వప్నాల రూపం, ప్రేమ దీపం, భవిష్యత్తు నమ్మకం ప్రతి పిల్లావాడి జీవితం ఆనందంగా ఉండాలంటు బాలల దినోత్సవం శుభాకాంక్షలు చెప్పారు యస్. రామచంద్రరావు.

# నవీన్‌యాదవ్ గెలుపు పట్ల కౌలె జగన్నాథం హర్షం

- గెలిపించిన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు కృతజ్ఞతలు
- ఎన్నిక ఏదైనా బిసిఅభ్యర్థులను గెలిపించుకుందాం : జగన్నాథం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃజూబ్లి హిల్స్ ఉప ఎన్నికలలో నవీన్‌యాదవ్ గెలుపు పట్ల అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం హర్షం వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల్లో బిసి అభ్యర్థిని గెలిపించుకోవడం కోసం బిసి సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, బిసి జెఎసి చైర్మన్ కుందారం గణేష్ చారి వారి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించామని, దానికి ఫలితంగా బిసి అభ్యర్థి గెలవడం సంతోషదాయకమన్నారు. బిసి అభ్యర్ధి గెలుపుకోసం కృషి చేసిన బడుగు బలహీనవర్గాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, ఓటేసి గెలిపించిన వారందరికి, ముఖ్యంగా విశ్వకర్మ జాతీయులకు జగన్నాదం కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నిక ఏదైనా, పార్టీ ఏదైనా బిసిలను గెలిపించుకునే విధంగా బడుగు బలహీనవర్గాల ప్రజలు ఐకమత్యంతో ముందుకు సాగాల్సిన తఅవసరం ఉందని ఈ సందర్భంగా జగన్నాదం కోరారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీకృష్ణ నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉపన్యాసం ద్వారా బాలల దినోత్సవం ప్రాముఖ్యతని తెలియజేశారు. అంతేకాకుండా ఉపాధ్యాయులు తమ ప్రదర్శనలతో పిల్లలకు ఆనందాన్ని కలిగించారు. చివరగా పాఠశాల వ్యవస్థాపకులు శిరీష శంకర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు చిన్నారుల చేతుల్లో ఉందని, చిన్నారులకు మంచి విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసి మౌలిక వసతులు కల్పించాలని కోరిన దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ నివాసితులు



కొంపల్లి మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇల్లా సముదాయాల లబ్దిదారులు శుక్రవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లా సమదాయాలలోని ఖాళీ స్థలాలలో మసీదు నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడంతోపాటు వీధి దీపాల ఏర్పాటు, స్మశాన వాటికకు స్థలం కేటాయింపు వంటి సౌకర్యాలను కల్పించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు ఆధ్యాత్మిక, ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇప్పటికే మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఆర్టీసీ బస్సు ఏర్పాటుతోపాటు అనేక సదుపాయాలను కల్పించామని, రానున్న రోజుల్లో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు క్రిష్ణ, ధారా మహేష్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వాసులు గోపి, దుర్గేష్, స్వర్ణ, రాజు, కృష్ణ, అబ్దుల్ హఫీజ్, అబ్దుల్ ఖాదర్, మహమ్మద్ జిలాని, షేక్ అక్రమ్, షేక్ పెరోజ్, మహమ్మద్ సలాం తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌కు అభినందనలు తెలిపిన చిలకల



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా విజయం సాధించడతో వెంగళరావునగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకల వెంకటేశ్వర రావు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఓట్ల లెక్కింపు జరిగిన యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో ఫలితాలు వెలువడిన వెంటనే చిలకల వెంకటేశ్వరరావు వెళ్లి నవీన్ యాదవ్‌ను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ముషం నరహరి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్: ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ముషం నరహరి ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన సిఐటియు జిల్లా మహాసభలలో నరహరిని వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా సిఐటియు జిల్లా కమిటీ ఎన్నిక చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ట్రాన్స్ పోర్ట్ రంగంలో డ్రైవర్ల స్థితిగతులు దుర్భరంగా ఉన్నాయని, 24 గంటల డ్యూటీ చేయిస్తున్నారని ఆటోనగర్ ఉన్న ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలలో వీరి వేతనాలు అతి తక్కువగా ఉన్నాయన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ ముందుకు సాగుతుందన్నారు. తన నియామకానికి సహకరించిన సిఐటియు నాయకులకు ఈ సందర్భంగా నరహరి కృతజ్ఞతలు తెలిపారు

# బాలలకు బహుమతులు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్తు శాంతా- వసంతా ట్రస్టు సౌజన్యంతో నిర్వహించిన పోటీల విజేతలను ప్రకటించారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని సుమారు 100 కు పైగా పాఠశాలకు చెందిన 1200 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.వచన కవిత, పద్య కవిత, కథ, పుస్తక సమీక్ష, చిత్రలేఖన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రత్యేక బహుమతులు కూడా అందజేయనున్నట్టు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ నెల 23వ తేదీ ఆదివారం మరొక విడత అప్పటికప్పుడు విద్యార్థులకు పుస్తక సమీక్ష, ఏకపాత్రాభినయం, దేశభక్తి గీతాలు, వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగే ఉత్సవంలోపద్మభూషణ్ డాక్టర్ కే ఐ వరప్రసాదరెడ్డి, డా. కె.వి.రమణాచారి అతిథులుగా పాల్గొని విజేతలకు నగదు బహుమతులు, జ్ఞాపికలు,ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండే సదస్సు కూడా నిర్వహించనున్నట్టు చెన్నయ్య పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ బంపర్ విజయంరేవంత్ నాయకత్వానికి డబుల్ బూస్ట్

### ముఖ్యమంత్రి అయ్యాక వరుసగా రెండో విజయంతో కాంగ్రెస్ శిబిరంలో జోష్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: : జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ భారీ విజయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ఇమేజ్‌కు మరింత బలం చేకూరింది. ముఖ్యమంత్రి పదవిలో బాధ్యతలు స్వీకరించిన తర్వాత వరుసగా ఇది రెండో ఎన్నికల విజయం. ఇంతకుముందు కంటోన్మెంట్ ఉపఎన్నికను కాంగ్రెస్ ఖాతాలో వేసిన రేవంత్, జూబ్లీహిల్స్‌లో కూడా పార్టీ అభ్యర్థిని దాదాపు 25 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించడం ఆయన వ్యూహాలకు పెద్ద విజయంగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఉపఎన్నికలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి రేవంత్ రూపొందించిన మైక్రో మేనేజ్‌మెంట్ ఫలితమే ఈ భారీ ఆధిక్యమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అభ్యర్థి ఎంపిక నుంచి బూత్ స్థాయి సమన్వయం వరకు రేవంత్ స్వయంగా పర్యవేక్షించినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఫలితం పట్టణ ఓటర్లలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న అంగీకారాన్ని, అలాగే రేవంత్ నాయకత్వంపై ప్రజల నమ్మకాన్ని మరింత బలపరచిందని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## జలమండలి అధికారులతో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమీక్ష



మియాపూర్,మేజర్ న్యూస్ : అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సూచించారు మియాపూర్ డివిజన్ మయూరి నగర్ కాలనీలోని జలమండలి కార్యాలయంలో డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై శుక్రవారం జలమండలి డిజిఎం నారాయణ, మేనేజర్ సునీత లతో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పని చేయాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అన్నారు. రోడ్డు కట్టింగ్ సమయంలో మంచి నీటి పైప్ లైన్ ,డ్రైనేజీ పైప్ లైన్ వేసేటప్పుడు తవ్విన రోడ్ల ను వెంటనే మరమ్మతులు చేయాలని, యుజిడి , రోడ్లు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. మంచి నీటి సరఫరా వ్యవస్థను సరిగ్గా నిర్వహించాలని, డ్రైనేజీ పొంగిపొర్లితుండడంతో కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సమస్య పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా సంబరాలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన సందర్భంగా కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు చేశారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ చౌరస్తాలో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కంటెస్ట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలతో కలిసి టపాసులు కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు ప్రజాపాలనకు, సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని ఋజువు చేసినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి గణనియంగా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారిని ఆదర్శ భారత పౌరుడిగా తీర్చిదిద్దాలి : చలసాని భారతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పిల్లలే దేశ భవిష్యత్తు అని నమ్మిన పండిట్ నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా ప్రతి చిన్నారిని ఆదర్శ భారత పౌరుడిగా తీర్చిదిద్దేందుకు మనమందరం కృషి చేయాలని చలసాని భారతి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆదర్శ్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిన్నారంలోని ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ్ మహిళా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి, వారి బృందంతో కలిసి పిల్లలకు పుస్తకాలు, ఇతర స్టేషనరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు దేశ భవిష్యత్తు అని, విద్య పిల్లల ప్రాథమిక హక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ గూడూరు శ్రీలత, జాయింట్ సెక్రటరీ పద్మకాంతి, ఇసి సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 126 జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్ నగర్ కు చెందిన నాగుల కృష్ణ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి బాధితుడు నాగుల కృష్ణకు రూ.1,10,000 మంజూరు చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని శుక్రవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు బాధితుడికి ఎల్వోసీ మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఆపద సమయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని ఆపన్న హస్తముల నిలుస్తున్నారని అన్నారు. అత్యవసర సమయంలో ఆసుపత్రి వైద్యానికి అర్హులైన ప్రతీ ఒక్కరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు ఆజమ్, పాపులు గౌడ్, శశిధర్, ఖయ్యూమ్, బివిఎస్ఆర్ నాని తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వచ్చినా గ్రంథాలయ వ్యవస్థలో మార్పురాలేదు!!

▶▶ కొత్త రిక్రూట్ మెంట్ లేదు ▶▶ 010పద్దుపై వేతనాలు అందని ద్రాక్షే ▶▶ గ్రంథాలయ వారోత్సవాల నిర్వాహణలో ఉదాసీనత

▶▶ నెలనెలా వేతనాలు అందక ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగుల వెతలు, ఉద్యోగభద్రతాలేదు ▶▶ పెన్షనర్లకు నెలనెలా పెన్షన్లు అందడం లేదు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు నెలనెలా రావడం ఏడునెలల పెండింగ్ జీతాలకుగాను ఐదు నెలల పెండింగ్ జీతాలు ఇటీవలే అందాయి. ఇంకా సెప్టెంబర్, అక్టోబర్ జీతాలు అందలేదు. లైబ్రరీ వ్యవస్థే ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగుల వల్లే నడుస్తున్నాయనడం సాహసమేమికాదు. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 183ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నగరంలో 39మంది ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు.ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగభద్రత లేదు.గతంలో 6గురు ఉద్యోగులను తొలగించారు. ఇటీవల 3(ముగ్గురు)ఉద్యోగులకు ఫైనాన్స్ క్లియరెన్స్ అందలేదని తెలుస్తుంది. ఏజెన్సీ వారు జీతాలు వచ్చినప్పుడే పీఎఫ్ కట్ చేస్తున్నారని తెలుస్తుంది.ఉద్యోగులు చనిపోతే భీమా సౌకర్యం లేకపోవడంతో లైబ్రరీ నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందడం లేదని ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లైబ్రరీల అప్‌గ్రేడింగ్ కాలేదు. 50కి పైగా లైబ్రరీలను గుర్తించారు. కానీ అప్‌గ్రేడ్ చేయలేదు.తెలంగాణ వచ్చాక జిల్లాల సంఖ్యపెరిగింది.కానీఅందుకు తగ్గట్లుగా పోస్టింగులు పెరగలేదు. నాలుగు యేళ్ళుగా ఉద్యోగులకు ప్రమోషన్స్ లేవు. ఉద్యోగులు అపాయింట్‌మెంట్ అయిన పోస్టులోనే రిటైర్‌మెంట్ కావడం జరుగుతుందని ఉద్యోగులు వాపోతున్నారు. లైబ్రరీల మెయింటినెన్స్ బిల్లులు జిల్లాల్లో ఆగిపోవడం జరిగింది. డస్టింగ్,స్వీపర్ల వేతనాలు పెరగాల్సిన అవసరం ఉంది. రిటైర్‌మెంట్ ఉద్యోగులకు జిల్లాలో 3లేదా 4నెలలుగా పెన్షన్లు అందడం లేదు. నగరంలో 1నెలగా పెన్షన్ లేదు. దీంతో లైబ్రరీ పెన్షనర్లు ఆందోళన పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 250మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉండగా నగరంలో 56-60మంది రెగ్యులర్ ఉద్యోగులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రెగ్యులర్ ఉద్యోగులకు ట్రెషరీ నుండి 010పద్దుపై వేతనాలు ఇవ్వాలనే రెగ్యులర్ ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్ స్వప్నం సాకారం కాలేదు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న లైబ్రరీ ఉద్యోగులకు తెలంగాణ వచ్చినా తమ డిమాండ్ కలగానే మిగిలింది. 1986 నుండి లైబ్రరీలో రిక్రూట్ మెంట్ లేకపోవడం దారుణమని చెప్పక తప్పదు. కేవలం ఔట్‌స్సోర్సింగ్ ఉద్యోగులతోనే లైబ్రరీలు నడుస్తున్నాయి. రెగ్యులర్ ఉద్యోగులు 2 లేదా 3 లైబ్రరీలకు ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ...ఇలా ఎన్నో సమస్యలతో లైబ్రరీ ఉద్యోగులు సతమతమవుతున్నారు. ప్రభుత్వాలు మారినా ,కొత్త రాష్ట్రం వచ్చినా తమ బతుకులు మారలేదని లైబ్రరీ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులు ఎన్నిసార్లు తమ డిమాండ్లసాధనకోసం ఉద్యమబాట పట్టి వినతిపత్రాలు ఇచ్చినా ప్రభుత్వాల్లో, అధికారుల్లో చలనం లేకపోవడం శోచనీయం!!తెలంగాణ వచ్చాయక ప్రత్యేక లైబ్రరీ వ్యవస్థ, విధివిధానాలే ఏర్పాటు కాలేదు. జీహెచ్ఎంసీ నుండి రావాల్సిన నిధులు సక్రమంగా అందడంలేదు. నేరుగా సెస్ నిధులను లైబ్రరీ ఖాతాలో వేయాలని గ్రంథాలయ అధికారులు , ఉద్యోగులు కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ లైబ్రరీ వ్యవస్థ సంపూర్ణ ప్రక్షాళన కావాల్సి ఉంది. గ్రంథాలయ ఉద్యమ సంకల్పాలు ఏమైనాయని పుస్తకప్రియులు కోరుతున్నారు. పుస్తకాలను రచయితలనుండి కొనడంలేదని రచయితలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.10లోపు పుస్తకాలు కొంటే రచయితలకు ఏం న్యాయం జరుగుతుందని రచయితలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయ ఉద్యమస్ఫూర్తి మళ్ళీ రగలాలని పాఠకులు కోరుతున్నారు.ప్రభుత్వం గ్రంథాలయ వ్యవస్థమెరుగుకోసం ముందుకు రావాల్సి ఉంది! గత కొన్నేళ్ళుగా గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణలో నిరాసక్తత ,ఉదాసీనత చూపుతున్న ప్రభుత్వాల వైఖరిలో మార్పు రావాలని నగర పౌరులు కోరుతున్నారు.

## భాష్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

### ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని భాష్యం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రలవి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన వేడుకల కార్యక్రమంలో విధ్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించిన భాష్యం జడ్.ఈ.ఓ అంకమరావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ఆ దిశగా విధ్యార్థులు ఎదగాలన్నారు. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు అవసరమన్నారు. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటు విధ్యార్థులు ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. చైర్మన్ రామక్రిష్ణ, సి.ఈ.ఓ చైతన్యలు బాల బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. విధ్యార్థులు ప్రజ్ఞా పాటవాలలో ముందుండాలంటు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో రేపు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన బోజనాలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనస్థలిపురం సచివాలయనగర్ లో గల శ్రీ వాసవి కన్యకాపరమశ్వరి ఆలయంలో ఆదివారం కార్తీక మాస వన బోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్య వైశ్మ సంఘం వనస్థలిపురం అధ్యక్షుడు తడకమళ్ల విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్య వైశ్య బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నంబూరి శ్రీనివాస్, భువనగిరి శ్రీనివాస్, సాయిమోహన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీషియల్ (ఎంపైర్ ) వాంకునావత్ శ్రీను నాయక్‌కు ఘన సత్కారం

### శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసిన ఇంజాపూర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబంగ్లాదేశ్ ఢాకాలో ఈనెల నవంబర్ 17నుండి 24 వరకు ప్రపంచ 2వ మహిళల వరల్డ్ కప్ నిర్వహించనున్న సందర్భంగా మన దేశం - తెలంగాణ రాష్ట్రం నుండి ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీషియల్ (ఎంపైర్ ) గా బంజార ముద్దుబిడ్డ వాంకునావత్ శ్రీనునాయక్ ఎన్నికైన సందర్భంగా ఇంజాపూర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ -ట్రైబల్ టీచర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పటు చేసుకొని ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ హరితాధన్‌రాజ్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ పాఠశాలలో నైపుణ్యం కలిగిన విధ్యార్థులను గుర్తించి క్రీడా రంగంలో వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిషన్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నికైన వాంకునావత్ శ్రీను నాయక్ ను ప్రభుత్వం తక్షణమే గుర్తించి వారిని మరింత ముందుకు వెళ్లడానికి ప్రోత్సహించాలని కోరారు. ఇంజాపూర్ బంజార వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఉమెన్స్ సెకండ్ వరల్డ్ కప్ కు ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీషియల్ (ఎంపైర్ ) గా ఎన్నిక కావడం గిరిజన జాతికి గర్వ కారణం అని కొనియాడారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ ఇంజాపూర్ బంజార వెల్పేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సేనావత్ సూర్య నాయక్ మాట్లాడుతూ కబడ్డీ అనేది మన దేశంలో ఒక ప్రత్యేక క్రీడగా గుర్తింపు పొంది నేడు ఖండాంతరాలలో వ్యాప్తిచెందడ ం చాలా సంతోషకరమన్నారు. తదనంతరం



సన్మాన గ్ర హీత వాంకునావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన అంతర్జాతీయ కబడ్డీ సమైక్య (ఐకెఎఫ్), అమెచూర్యర్ కబడ్డీ సమైక్య ఆఫ్ ఇండియా ( ఎకెఎఫ్ఐ), అదే విధంగా నాకు హార్దిక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపిన ప్రజా ప్రతినిదులు, పలు సంఘ సభ్యులు, బంధు మిత్రులు, శ్రయోభిలాషులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజార వెల్పేర్ అసోసియేషన్ సభ్యులు, తెలంగాణ ట్రైబల్ టీచర్ అసోసియేషన్ సభ్యులు, ప్రజా ప్రతినిదులు, పలు సంఘాల సభ్యులు, బందు మిత్రులు, శ్రయోభిలాషులు పాల్గొన్నారు.

## బిసి బిడ్డ నవీన్ యాదవ్‌కు డాక్టర్ అజయ్ కుమార్ యాదవ్ శుభాకాంక్షలు

▶▶ బిసిల ఆత్మ గౌరవాన్ని, బిసి వాదాన్ని గెలిపించుకున్న ఓటర్లకు ధన్యవాదాలు ▶▶ నవీన్ యాదవ్‌ను మంత్రి వర్గంలోకి తీసుకోవాలి

▶▶ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు, 9 వ షెడ్యూల్‌లో చేర్చిన తరువాతనే స్తానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి ▶▶ బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డా. అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజూబ్లి హిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్‌యాదవ్ గెలుపు తెలంగాణ రాష్ట్రంలో బిసి వాదం, బిసిల ఆత్మ గౌరవం గెలుపు గా భావిస్తున్నామని, అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాల్లో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని నిలబెట్టుకొని ఎమ్మెల్యేగా గెలుపొందిన నవీన్ యాదవ్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు , నియోజకవర్గం ఓటర్లు భారీ మెజారిటీతో నవీన్ యాదవ్‌ను గెలిపించి బిసిల ఆత్మగౌరవాన్ని, బిసి వాదాన్ని తెలంగాణ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ప్రత్యేకంగా నిలబెట్టినందుకు జూబ్లిహిల్స్ నియోజకవర్గం ఓటర్లందరికి బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సేవ ఎజెండాను చూసి నవీన్ యాదవ్‌కు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించారని, ప్రజా సేవకుడు అనునిత్యం జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు అనునిత్యం చేస్తు తెలంగాణ రాష్ట్రంలో బిసిల ఆత్మగౌరవాన్ని, బిసి వాదాన్ని నిలబె ట్టుకున్న నికార్సయిన బిసి బిడ్డ నవీన్ యాదవ్ జూబ్లిహిల్స్ గడ్డ మీద ఎమ్మెల్యేగా గెలుపొందినందుకు తెలంగాణలో బిసి సమాజమంతా సంతోషిస్తుందని, రాష్ట ముఖ్యమంత్రి వెంటనే నవీన్ యాదవ్‌ను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయించి మంత్రి వర్డంలోకి తీసుకోవాలని, అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకుపోయి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పార్లమెంటు సమావేశాల్లో 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల గురించి చర్చించి 9వ షెడ్యూల్‌లో చేర్చిన తరువాతనే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి జన చైతన్య వేదిక డిమాండ్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లు భారత రాజ్యాంగం బిసిలకు కల్పించిన హక్కు అని, లేని పక్షంలో బిసిలు రాజ్యాధికారిన్న రిజర్వేషన్లను ఈ రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణను ఏ విధంగా సాధించుకున్నారో బిసిలు రాజ్యాధికారాన్ని అదే విధంగా సాధించుకోవడానికి సమాజమంతా సిద్ధంగా ఉందన్నారు. బిసి జన చైతన్య వేదిక నిరంతరం బిసిల రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ అజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో అంజియాదవ్, ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLEIInd ADL.JUNIOR CIVIL JUDGE CUMVII ADDL.METROPOLITAN MAGISTRATE:RANGAREDDY DISTRICT. AT:HAYATHNAGAR.**

I.A. No. of 2025
In
O.S. No.951 OF 2025

Between:
Sri.MADHUSUDHAN AND OTHERS …Petitioner/Plaintiff
AND
Sri.MROABDULLAPUR, RANGAREDDY…Respondent/Defendant

NOTICE

That the above named plaintiff/Petitioner has filed the above said suit forlegal Aris and declaration of the Open Plot No.Plot no.08 in survey Nos.283/56 and 283/57 Situated at Abdullapur village, Hyathnagar Mandal, Rangareddy, and the petitioner's was filed declaration suit in above mentioned Hon'ble court and the hon'ble court is entertained by giving suit number videbearing os no.951/2025and the honble court was order paper publication henceIf any persons/has/have any objection/claim/right of whatsoever nature in this regard the same shall be brought to the notice of the undersigned/ Hon'bleIInd ADL.JUNIOR CIVIL JUDGE CUM VII ADDL.METROPOLITAN MAGISTRATE, Hyathnagar, Rangareddy District, AT:HAYATHNAGAR, by making appearance on or before 02-12-2025 at 10-30 AM otherwise it will be treated that, there are no claims of whatsoever nature and the matter will be heard and appropriate orders will be passed.The matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //
**BONAGUDAM SHYAM,** Advocate.
O/o.Naglaxmi Nilayam,
H.no.9-30/1/A, Bharathnagar Uppal,
Hyderabad.39.
Phone no:9849617108.

# 24,729 ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక ఫలితాలను ఎన్నికల కమిషన్ అధికారికంగా ప్రకటించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజన విజయం సాధిస్తూ బీఆర్ఎస్‌పై స్పష్టమైన ఆధిక్యాన్ని నమోదు చేసింది.

అధికారిక ఓట్ల లెక్కలు ఈ విధంగా ఉన్నాయి:

కాంగ్రెస్ 98,988 ఓట్లు , బీఆర్ఎస్ 74,259 ఓట్లు, బీజేపీ 17,061 ఓట్లు

బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత పై 24,729 ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయపతాకం ఎగురవేశారు. ఈ ఘన విజయం నేపథ్యంలో కాంగ్రెస్ శిబిరంలో ఆనందోత్సాహాలు ఉప్పొంగాయి. గాంధీ భవన్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు నవీన్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం, పట్టణ ఓటర్లలో కాంగ్రెస్ ప్రభావం మరింత పెరుగుతున్నదనే దానికి స్పష్టమైన నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలు అధికారికంగా విడుదల

| | CONG | BRS | BJP |
|---|---|---|---|
| ROUND 1 | 8911 | 8864 | 2167 |
| ROUND 2 | 8963 | 6015 | 1308 |
| ROUND 3 | 11082 | 8083 | 1866 |
| ROUND 4 | 9567 | 6020 | 1935 |
| ROUND 5 | 12,283 | 8983 | 1273 |
| ROUND 6 | 9553 | 6615 | 1666 |
| ROUND 7 | 9939 | 5939 | 1688 |
| ROUND 8 | 9293 | 7418 | 2320 |
| ROUND 9 | 11793 | 9544 | 2105 |
| ROUND 10 | 7561 | 6753 | 713 |
| POSTAL | 43 | 25 | 20 |
| TOTAL | 98988 | 74259 | 17061 |
| | | | |
| CONG MAJORITY | | | 24729 |

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తామన్నారు.



## డిఫెన్సివ్ డ్రైవింగ్‌తో రోడ్డు ప్రమాదాల నివారణకోసం రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ సేఫ్ట్ అవగాహన కార్యక్రమాలు

### -డి.జి.పి. బి. శివధర్‌రెడ్డి



సిటీ బ్యూరో,వేంజర్ న్యూస్ః పరిసరాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయడంవల్ల రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టెందుకు ఎంతో అవకాశం కలుగుతుందని, రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ తారకమంత్రంగా పని చేస్తుందని రాష్ట్ర డి.జి.పి. బి. శివధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎల్.బి. స్టేడియంలో "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో రాష్ట్ర డి.జి.పి. పాల్గొని లాంఛనంగా పారంభించారు. రోడ్ సేఫ్ట్‌పై తగిన అవగాహన కల్పించేందుకు అనైవ్-ఆలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌తోకల్సి రాష్ట్ర డి.జి.పి. శివధర్‌రెడ్డి ప్రారంభించి ప్రసంగిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురై ఎన్నో కుటుంబాలు తీవ్ర మనోవేదనకు గురిఅవుతున్నారని ఆయన ఆందోళనను వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏటా 800 మంది హత్యలకు గురిఅవుతుంటే, అంతకు మించి పదింతలు ఏక్కువగా 8వేల మంది రోడ్డు ప్రమాదాలవల్ల దుర్మరణం చెందుతున్నారని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాలు అనే వి చాలా తీవ్రమైన సమస్యఅని,ప్రతి ఒక్కరూ సీరియస్‌గా తీసుకోవాలన్నారు.రోడ్డు సేఫ్ట్‌పై అవగాహన కల్పిస్తూ ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకే ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రసంగిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ ఆనేది ప్రతి ఒక్కరు సామాజీక బాధ్యతలాగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలో ప్రతి ఏటా సగటున 3వేల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,ఆయా ప్రమాదాల్లో 300 మందివరకు మరణిస్తున్నారని ,రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ ఉల్లంఘునులపై కఠినంగా వ్యవహారిస్తున్నామన్నారు. ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు,ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమం సందేశాన్ని ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని ఆయన సూచించారు. గ్రీన్ ఛానల్‌ద్వారా అవయవాలను తరలించడంలో దేశంలోనే హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు మంచి పేరుందని,రోడ్డు ప్రమాదాలబారిన పడిన వారికి వెంటనే తమవంతుగా సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు బాబుమోహన్,తమ వ్యక్తిగ అనుభవాన్ని పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. బాలల దినోత్సవం రోజున విద్యార్థులతో ఈ కార్యక్రమంను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యువత సినీమాల్లో హిరోల్లాగా వాహనాలను నడపక ండి,వాహనాలు నడిపేటప్పుడు మీ తల్లిదండ్రులు,మీపై ఎఓన్న ఆశలు పెట్టుకుని ఉంటారని,ఎంతో మందిని నవ్వించిన నేను, తన కొడుకు మృతి నన్ను ఏప్పుడు బాధిస్తూనే ఉంటుందని ఆయన గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదాలు అందరి కుటుంబాల్లో విషాదాన్ని నింపాయని,ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక రూల్స్‌ను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సినీ సెలబ్రిటీలుకూడ ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియా గాట్ టాలెంట్ ముంబై అక్రోబాట్ బృందం నృత్యం అందరిని ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్ట్ ఐ.జి.పి. కె. రమేష్,పి.ఆండ్ ఎల్. ఎం. రమేష్‌రెడ్డి, నగర అదనపు కమీషనర్ ఎం. శ్రీనివాసులు,ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డి. జోయల్ డేవీస్,ప్రముఖ డా. రాఘవదత్,నటులు శర్వానంద్,ఆది సాయికుమార్,సినీ దర్శకులు బుచ్చిబాబు,సింగర్స్ మను,మోహన భోగరాజుతోపాటు హైదరాబాద్ సిటీ పోలీస్ డి.సి.పి.లు,ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ప్రజలకు, గెలిచిన నవీన్ యాదవ్‌కు అభినందనలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :భారత కమ్యూనిస్టు పార్టీ హైదరాబాద్ జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం శుక్రవారం హిమాయత్ నగర్ లో మహమ్మద్ సలీం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈటి నరసింహ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో హెూరాహెూరీగా రాజకీయ పార్టీలు ప్రచారం నిర్వహించడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కెటిఆర్ అహంకార పూరితంగా వ్యక్తిగత దూషణలు దిగాడమే కాకుండా పచ్చి అబద్దాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా ప్రయత్నం చేశారు.బిజెపి అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడకుండా మతోన్మాద రాజకీయాలను ప్రేరేపించి ఓట్లు రాబట్టుకోవాలని అనేక కుట్రలకు దిగారు. వీటన్నిటిని పక్కన పెట్టి వారికి గుణపాఠం చెప్పే విధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు తమ ఓటు ద్వారా పట్టం కట్టడాన్ని స్వాగతిస్తున్నామని, జూబ్లీహిల్స్ ప్రజల పోరాటాన్ని అభినందిస్తున్నామని తెలిపారు. ఈ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం కోసం సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ చేసిన కృషిని అభినందించారు. ఈ సమావేశంలోజిల్లా కార్యదర్శి స్టాలిన్,సహాయ కార్యదర్శి కమతం యాదగిరి ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. వెంకటేశం , నరసింహచంద్ర మోహన్ గౌడ్ ,కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, కాంపల్లి శ్రీనివాస్ ,సలీం ఖాన్, శంషుద్దీన్, ఉమర్ ఖాన్,కౌన్సిల్ సభ్యులు చెట్టుకింది శ్రీనివాస్,మహమూద్ వెంకటయ్య ,గ్యార నరేష్,చైతన్య లు హాజరయ్యారు.

## ఇది రేవంత్ రెడ్డి పాలనకు రెఫరండం
## ఏఐసీసీ కో ఆర్డినేటర్ డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ ఘన విజయం అత్యధిక మెజార్టీ రేవంత్ రెడ్డి పాలన పట్ల ప్రజల సంపూర్తి మద్దతుగా భావించాల్సి వస్తుందని , ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యములోని కాంగ్రెస్ పాలన సంపూర్ణ విశ్వాసం తో ఉన్నారని ఏఐసీసీ జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందిన సందర్భముగా డాక్టర్ రవి శేఖర్ రెడ్డి రహమత్ నగర్ డివిజన్ లోని ఎస్పీఆర్ హిల్స్ లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణసంచా, స్వీట్స్ పంచి పెట్టారు.జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞులని బిఆర్ ఎస్ పూర్తి గా సానుభూతి ఓట్లపై ఆధారపడి చేసిన నాటకాలు పనిచెయ్యలేదని ,అసత్య ప్రచారాలను , నిరాధార ఆరోపరణలని ప్రజలు తిప్పికొట్టారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూశారని డాక్టర్ రవి శేఖర్ రెడ్డి అన్నారు .కార్యక్రమములో ప్రజలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఓటమి భయంతోనే ముందస్తుగా ఎన్నికలు




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఎన్నికలను ఓటమి భయంతోనే కమిటీ సభ్యులు నియమ నిబంధనలు పాటించకుండా ముందస్తుగా ఎన్నికలకు వెళ్తున్నారు అని పలువురు మాజీ అధ్యక్షులు అన్నారు. శుక్రవారం ఉదయం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో క్లబ్ మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ గౌడ్,మన్నె దామోదర్ రెడ్డి, కందూరి కృష్ణ, కృపానంద్, మాజీ అడ్వైజర్లు వెంకటకృష్ణ (బబ్లు),కాసాని ఆనంద్,క్లబ్ మాజీ కార్యదర్శి బి.వెంకటస్వామి గౌడ్, క్లబ్ మాజీ సభ్యుడు, వాకర్ కిషన్ రావు లు మాట్లాడారు.నిబంధనలు పాటించకుండా ఎన్నికలకు వెళ్లడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.బోగస్ ఓట్లతో తో ఏ విధంగా ఎన్నికలకు వెళతారని వారు ప్రశ్నించారు. వాకర్స్ కానీ వారిని, ఏ రోజు కూడా సుందరయ్య పార్కు రాని వారిని సభ్యులుగా చేర్చుకొని, సభ్యత సంబంధించిన రుసుము కూడా వారే చెల్లించి సభ్యులుగా చేర్చుకోవడం పట్ల ఫైర్ అయ్యారు. ఓటర్ లిస్టు ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటన్నారు.2022 క్లబ్ అధ్యక్షునిగా రమేష్ రెడ్డి కొనసాగిన అప్పటినుంచి బోగస్ ఓట్ల పరంపర మొదలైంది అన్నారు.

2023 - 24 సంవత్సరంలో ఓటర్ లిస్టు తప్పుల తడుకగా ఉండడంతోనే కమిటీ సభ్యులందరూ కలిసి రూపుల వివేక్ ను, అదేవిధంగా,2024 - 25 అధ్యక్షునిగా నిరంజన్ రెడ్డిని ఏకగ్రీవంగా అధ్యక్షులుగా నియమించడంజరిగిందన్నారు. బోగస్ ఓట్లను తొలగించి మీ విశ్వసనీయును చాటుకోవాలి అన్నారు. ప్రస్తుతం అధ్యక్షునిగా ఉన్న నిరంజన్ రెడ్డి హయంలో కూడా పెద్ద ఎత్తున వాకర్స్ కానీ వారి కి సభ్యత్వం ఇచ్చారని మండిపడ్డారు. .ఆగమాగముగా నోటిఫికేషన్ ఇవ్వాల్సిన అవసరం ఎందుకు ఏర్పడ్డదో సభ్యులందరికీ తెలుపాలన్నారు.గత సంవత్సరం మాదిరిగానే ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నికలు నిర్వహించుకోవాలని సభ్యులు, వాకర్స్ కోరుతుంటే.పార్క్ లో ఎన్నికలు అంటూరాజకీయాలను చేస్తూ పార్కు ప్రశాంతతనుదెబ్బతీస్తున్నారని విమర్శించారు.కమిటీ సభ్యులు తప్పులు చేస్తున్న ఇంటర్నేషనల్ వాకర్స్ అధ్యక్షులు వారికి మద్దతు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఎన్నికల నిర్వహిస్తామని నిర్ణయించడం నియమాలకువిరుద్ధమన్నారు. జనరల్ బాడీ సమావేశంలోనే ఎన్నికలు పై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్న వారు స్పష్టం చేశారు.

ఇప్పుడున్న కమిటీ జనరల్ బాడీ సమావేశం ఎందుకు నిర్వహించలేదోతెల్పాలన్నారు.జనరల్ బాడీ సమావేశం పెట్టకుండా నియంతృత్వంగా ఎన్నికలు నిర్వహించడానికి సన్నాలు చేస్తుంది మీరే అని ధ్వజమెత్తారు. సుందరయ్య పార్కులో జరిగిన అభివృద్ధి ఎవరి హయాంలో జరిగిందో,ఎవరి ద్వారా జరిగిందో వాకర్స్ అందరికీ తెలుసు అన్నారు. ఇప్పుడున్న కమిటీ చేసిన అభివృద్ధి చేసింది ఏమిటని ప్రశ్నించారు. తప్పుల తడకగా ఉన్న ఓటర్ లిస్టును పరిశీలించి ఎన్నికలను వాయిదా వేయాలని ఎన్నికల అధికారి డాక్టర్ కే. రామానందము కోరడం జరిగిందని.

బోగోస్ ఓట్లను పూర్తిగా తొలగించి, నిజమైన వాకర్స్ కు మాత్రమే సభ్యులుగా చేర్చుకొని ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వాకర్స్ రాయపటి రవి, ఆర్ జయదేవ్,రాజ్ కుమార్,దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## "ఆయుష్మాన్ స్కాలర్‌షిప్ 2.0"తో ప్రతిభావంతులైన చిన్నారులకు సత్కారం

ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : సంతానోత్పత్తి వైద్యంలో విశ్వసనీయతకు పేరుగాంచిన ఒయాసిస్ ఫెర్టిలిటీ సంస్థ 16 ఏళ్ల సేవలను పురస్కరించుకొని, ఈ రంగంలో అధునాతన చికిత్సల ద్వారా జన్మించిన ప్రతిభావంతులైన 11 మంది చిన్నారులకు "ఒయాసిస్ ఆయుష్మాన్ స్కాలర్షిప్ 2.0"లను ప్రదానం చేసింది. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని హయత్ ప్లేస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్య, కళలు%-%సంస్కృతి, క్రీడలు, ఆవిష్కరణలు/అసాధారణ విజయం విభాగాల్లో పిల్లలు ప్రతిభ కనబర్చినందుకు స్కాలర్షిప్‌లను అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ ఒబ్స్టెట్రిక్స్ , గైనకాలజీ సొసైటీ అధ్యక్షురాలు డా. ఎల్. జయంతి రెడ్డి మాట్లాడుతూ "సంధ్యత్వం (ఇన్‌ఫర్టిలిటీ) పెరుగుతున్న ఆరోగ్య సమస్య. దంపతులు ఎదుర్కొనే భావోద్వేగ, వైద్య సమస్యలను చూస్తూ ఉంటాము. బలమైన వైద్య ప్రమాణాలతో, నైతికతతో సేవలు అందించే ఒయాసిస్ ఫెర్టిలిటీ వంటి సంస్థలు సమాజానికి ఎంతో భరోసా కల్పిస్తున్నాయి. నేను ఇవాళ ఇక్కడ చూసే పిల్లలు అధునాతన సంతానోత్పత్తి వైద్యం ఎంత ముందుకెళ్లిందో చూపించే ప్రత్యక్ష ఉదాహరణ" అని పేర్కొన్నారు. ఐవీఎఫ్ మరియు ఇతర ఆధునిక సంతాన సాఫల్య చికిత్సల ద్వారా జన్మించిన పిల్లలకు ప్రతిభ ఆధారంగా స్కాలర్షిప్‌లు అందించడం ద్వారా, సైన్స్ వ్యత్యాసాలు కాదు%ా% అవకాశాలు సృష్టిస్తుందని ఒయాసిస్ సామాజిక సందేశంగా తెలిపింది.

గత 16 ఏళ్లలో దేశవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు తల్లిదండ్రుల నవ్వును అందించిన ఒయాసిస్, అడ్వాన్స్డ్ జెనెటిక్ టెస్టింగ్ వంటి ఆధునిక సాంకేతికతలతో సంతానోత్పత్తి చికిత్సలో కొత్త ప్రమాణాలను నెలకొల్పింది. "ఈ 16 ఏళ్ల ప్రయాణం కేవలం మా సేవల గురించే కాదు%ా% సైన్స్ శక్తికి ప్రతీకలైన ఈ చిన్నారుల గురించీ. ఆయుష్మాన్ స్కాలర్షిప్ ద్వారా ఆరోగ్యవంతమైన ప్రారంభం నుంచి ప్రకాశవంతమైన భవిష్యత్తు దిశగా వారిని ప్రోత్సహించడం మా లక్ష్యం" అని ఒయాసిస్ ఫెర్టిలిటీ కో%-%ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ డా. దుర్గా జి. రావు తెలిపారు.

ఒయాసిస్ సీఈఓ పుష్కరాజ్ షెనాయ్ అన్నారు: "ఐవీఎఫ్ ద్వారా జన్మించిన పిల్లలు విద్య, కళలు, క్రీడలలో రాణించడం%ా% ఆధునిక వైద్య నైపుణ్యంతో జన్మించిన వారు కూడా సమర్థులేనని నిరూపిస్తోంది. 16వ వార్షికోత్సవం మా సేవల నాణ్యతను మరోసారి గుర్తుచేసింది." సైన్స్ ఆధారంగా సమాజంలో ఆశ, అవకాశాలను పెంచేందుకు ఒయాసిస్ ఆయుష్మాన్ స్కాలర్షిప్ 2.0 వంటి కార్యక్రమాలు కొనసాగుతాయని సంస్థ స్పష్టం చేసింది.



**కార్యశాల** :విమల సాహితీ ఆధ్వర్యంలో కవిత్వం కార్య శాల జరిగింది.పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ నాళేశ్వరం శంకరం బిక్కి కృష్ణ తదితరులు కవిత్వం పై ప్రసం గించారు. ఎస్ వీ కే లో ఈ కార్యక్రమం జరిగింది.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# భారతీయ హస్తకళల నైపుణ్యాన్ని వేడుక ఆవిష్కరించిన జైపోర్ అంజు మోడీ

## జూబ్లీ హిల్స్‌లో ఒక ప్రత్యేక ప్రదర్శనలో క్రాఫ్ట్, కోచర్, కాన్షియస్ డిజైన్‌ను మిళితం చేసే భాగస్వామ్యం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ కు చెందిన, భారత దేశానికి ప్రియమైన ఆర్టిసానల్ లైఫ్ స్టైల్ బ్రాండ్ అయిన జైపోర్, బాలీవుడ్ డిజైనర్ అంజు మోడీతో కలిసి జూబ్లీ హిల్స్ స్టోర్ లో ఒక మంత్రముగ్ధులను చేసే పరిమిత-ఎడిషన్ కలెక్షన్‌ను ఈ సాయంత్రం ఆవిష్కరించింది. సృజనాత్మకత, వారసత్వం, సమకాలీన శైలిని వేడుక చేసే రాత్రిగా ఈ కార్య క్రమం కళ, డిజైన్, భారతీయ హస్తకళల ప్రియులను ఒకచోట చేర్చింది. జైపోర్ %ఇ% అంజు మోడీ కలెక్షన్ పరిమిత ఎడిషన్ అనేది సంప్రదాయం, ఆధునిక డిజైన్ ఆలోచనాత్మక సమ్మేళనం. ఇది క్లిష్టమైన జరీ, జర్దోసి ఎంబ్రాయిడరీతో అలంకరించబడి, సూక్ష్మమైన బ్లాక్-ప్రింటెడ్ డీటేల్స్ తో ప్రముఖంగా చాటిచెప్పబడింది. ఈ డిజైన్లు కాలానికి అతీతమైన చక్కదనాన్ని రేకెత్తిస్తాయి. ప్రతి ఒక్కటి కూడా సమకాలీన సున్నితత్వాలకు అనుగుణంగా ఉంటూ భారతదేశ హస్తకళల వారసత్వాన్ని వేడుక చేసేదిగా ఉంటుంది.

ఈ భాగస్వామ్యం గురించి జైపోర్ బ్రాండ్ హెడ్ మను గుప్తా మాట్లాడుతూ, హస్తకళ అనేది ఫ్యాషన్ నిజమైన ఆత్మ అని జైపోర్ ఎల్లప్పుడూ నమ్ముతుంది. వారసత్వం, కథ చెప్పడం పట్ల మనకున్న గౌరవాన్ని పంచు కునే అంజు మోడీ వంటి డిజైనర్‌తో భాగస్వామ్యం చేసుకోవడం వల్ల, ఆర్టిసానల్ డిజైన్‌ను తాజాగా, ఫ్యాషన్-ఫార్వర్డ్ మార్గంలో ప్రదర్శించడానికి మాకు వీలు కలుగుతుంది. ఈ కలెక్షన్ ఆ సినర్జీని వేడుక చేసుకుం టుంది %-% కాలానికి అతీతంగా, వివరంగా, స్పష్టంగా ఆధునికంగా" అని అన్నారు.

## బ్రిడ్జ్‌స్టోన్ ఇండియా కొత్త మేనేజింగ్ డైరెక్టర్ రాజర్షి మొయిత్రా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బ్రిడ్జ్‌స్టోన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కొత్త మేనేజింగ్ డైరెక్టర్‌గా రాజర్షి మొయిత్రాను నియ మించినట్టు సంస్థ ప్రకటించింది.ప్రస్తుతం డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్న హిరోషి యోషిజానే స్థానంలోరాజర్షి మొయిత్రాకు బాధ్యతలుఅప్పగించడం జరిగిందని వెల్లడించింది. యోషిజానే 2026 జనవరి నుంచి బ్రిడ్జ్‌స్టోన్ కార్పొరేషన్ వైస్ ప్రెసిడెంట్, సీనియర్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందు తున్నారని తెలిపింది. ఆయన బి ఎస్ ఏ పి ఐ సి గ్రూప్ ప్రెసిడెంట్‌గా, బ్రిడ్జ్‌స్టోన్ ఇండియా బోర్డు ఛైర్మన్‌గా కొనసాగుతారన్నారు.మొయిత్రా 2019లో బ్రిడ్జ్‌స్టోన్‌లో చేరి కన్స్యూమర్ బిజినెస్, సేల్స్,మార్కెటింగ్, సప్లై చైన్ వంటి పలు విభాగాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా నూతన మేనేజింగ్ డైరెక్టర్ రాజర్షి మొయిత్రా మాట్లాడుతూ కంపెనీని స్థిరమైన పరిష్కారాల వైపు తీసుకెళ్లే%శ%దుకు తన శక్తికి మించి కృషి చేస్తానన్నారు. ఈ నూతన బాధ్యతలను 1జనవరి 2026 నుండి ప్రారంభిం చనున్నట్టు తెలిపారు.

# ఒయాసిస్ ఫెర్టిలిటీ 16 సంవత్సరాల నమ్మకానికి ప్రతీక

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశంలోని ఫర్టిలిటి కేర్ అందించే అగ్రగామి సంస్థలలో ఒకటైన ఒయాసిస్ ఫెర్టిలిటీ, 16 సంవత్సరాల విశ్వసనీయతతో, అధునాతన సంతానోత్పత్తి చికిత్సల ద్వారా జన్మించిన 11 మంది ప్రతిభావంతులైన మరియు అర్హులైన పిల్లలకు ఒయాసిస్ ఆయుష్మాన్ స్కాలర్‌షిప్‌లను అందించి వార్షికోత్సవాన్ని జరుపుకుంది.హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ హయత్ ప్లేస్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో విద్యా రంగం, కళలు,సంస్కృతి, క్రీడలు ఆవిష్కరణలు/అసాధారణ విజయం అనే నాలుగు విభాగాల్లో ఈ స్కాలర్‌షిప్‌లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ ఒబ్స్టెట్రిక్స్%శ్రీ%, గైనకాలజీ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ ఎల్. జయంతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పట్ల యువ విజేతల నిబద్ధతను ప్రశంసించారు. హైదరాబాద్‌లోని ఒబ్స్టెట్రిక్స్, గైనకాలజీ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ ఎల్. జయంతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, "వంధ్యత్వం రోజురోజుకూ పెరుగుతున్న ఆరోగ్య సమస్య అన్నారు. దంపతులు ఎదుర్కొనే భావోద్వేగపరమైన వైద్యపరమైన సమస్యలను వైద్యులుగా మేం చూస్తున్నాం. బలమైన వైద్య ప్రమాణాలను సమర్థించే నైతికత గల, రోగి-కేంద్రీకృత సంరక్షణను అందించే ఒయాసిస్ ఫెర్టిలిటీ వంటి సంస్థలు ఉండటం వారికి నిజంగా భరోసా ఇస్తుంది. నిపుణుల సేవలతో కూడుకున్న 16 సంవత్సరాల నమ్మకాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్న సందర్భంగా ఈ మైలురాయి మాకు చాలా భావోద్వేగాన్ని కలిగిస్తుంది. ఇది తల్లిదండ్రులవ్వాలనే వేలాది మంది దంపతుల కలను సాకారం చేయడంలో సహాయపడటం గురించినది మాత్రమే కాదు... ఆశ సైన్స్ శక్తికి ప్రతీకలైన ఈ చిన్నారులకు సంబంధించినది. ఒయాసిస్ ఆయుష్మాన్ స్కాలర్‌షిప్ ద్వారా ఆరోగ్యవంతమైన ప్రారంభం నుండి ప్రకాశవంతమైన భవిష్యత్తు దిశగా వారి ప్రయాణానికి మద్దతు ఇవ్వడం మేము లక్ష్యంగా పెట్టుకున్నామని ఒయాసిస్ ఫెర్టిలిటీ కో



ఫౌండర్ , మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి రావు అన్నారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పుష్కరాజ్ షెనాయ్ మాట్లాడుతూ, "ఐవి ఎఫ్ ద్వారా జన్మించిన పిల్లలు విద్య, కళలు మరియు క్రీడల్లో రాణించడం.. వారు మంచి శాస్త్ర నిపుణుల నైపుణ్య పర్యవేక్షణలో జన్మించారని నిరూపించడం చాలా సంతృప్తి కలిగిస్తోంది. ఈ 16వ వార్షికోత్సవ వేడుక ఒయాసిస్‌లో సైన్స్ సంరక్షణ ద్వారా సాధ్యమౌతుందని విశ్వాసం ఉజ్వల భవిష్యత్తుకు వాగ్దానం."ఒయాసిస్ ఆయుష్మాన్ స్కాలర్‌షిప్ 2.0 వంటి కార్యక్రమాల ద్వారా ఈ సంస్థ సైన్స్ ద్వారా జీవితాన్ని సెలబ్రేట్ చేయడమే కాకుండా, తదుపరి తరం నమ్మకంగా మంచి ఉద్దేశంతో గొప్ప కలలు కనే శక్తినిస్తుంది అని అన్నారు.

# కాంగ్రెస్ వెంటే రాష్ట్ర ప్రజలు

- జూబ్లీహిల్స్‌లో ఘన విజయంతో కాంగ్రెస్ నేతల సంబురాలు - జూబ్లీ హిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని మరోసారి జూబ్లీ హిల్స్ ప్రజలు ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించి

భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియో జకవర్గం అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు తుమట్ల వెంకటేష్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు శు క్రవారం మల్కాజిగిరిలో ఆ పార్టీ నాయకులు జై రేవంత్ రెడ్డి, జై కాంగ్రెస్ అంటూ బిగ్గరగా పురవీధుల్లో నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంత రం మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి, స్వీట్ తినిపించు కుని విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న ప్రజాపాలన, అభి వృద్ధి, సంక్షేమానికి జూబ్లీహిల్స్ ప్రజలు మద్దతునిచ్చి ఓటు వేశారని తెలిపారు.

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను 24,729 ఓట్ల మెజారిటీతో ఘన విజయం అందజేసిన నియోజకవర్గం ప్రజల కు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవ ర్గం ప్రజలు ఇచ్చిన తీర్పు తో కాంగ్రెస్ ప్రభు త్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 ఏళ్ళ పాలనకు ప్రజలు ఇచ్చిన మద్దతు ఓటుగా భావిస్తున్నామన్నా రు. ఈ ఉప ఎన్నికల్లో జూబ్లీ హిల్స్ ప్రజలు ప్రతిపక్షాల ఫేక్ అండ్ పెయిడ్ బ్యాచ్ అబ ద్ధాలను సమర్ధవంతంగా తిప్పికొట్టి వారికి కర్రు గాల్చి వాతపెట్టారన్నారు. జూబ్లీ హిల్స్ లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయంతో గ్రేటర్ ప్రజ లు, అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్న కాంగ్రెస్ వైపే ఉన్నారని స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. ఈ గెలుపుతో మరింత ఉత్సాహంతో వచ్చే గ్రేటర్ ఎన్నికలలో నూత న సంకల్పంతో పని చేయడానికి కాంగ్రెస్ శ్రేణులకు మరింత బూస్టప్ నిచ్చిందన్నారు. కాంగ్రెస్ విజయానికి అవిశ్రాంతంగా పని చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు, ఓటర్ల కు వెంకటేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బీకె శ్రీను, మాజీ కౌన్సెలర్ ఇందిరా ప్రియదర్శి ని, సీనియర్ నేతలు పిట్టల శ్రీని వాస్, ఎంజీకే నయూమ్ ఖాన్, పిట్టల నాగరాజు, రోజార మణి, ఆశ, మల్కాజిగిరి, గౌతం నగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్, మౌలాలి, డివిజన్ ల అధ్యక్షు లు సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, నోరి సత్య మూర్తి, పోతుల వినోద్ యాదవ్, సంతోష్ రాందాస్, షకీల్, సయ్యద్ మబ్బు, ఫరీద్, శంకర్, బ్రహ్మయ్య, ఆశా, ప్రభ, శారద, ఆగమ య్య, కొండగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## కేఎల్‌హెచ్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ సుశీల్ రెడ్డి సస్టైనబిలిటీపై అవగాహన సదస్సు




మాదాపూర్ మేజర్ న్యూస్ : ఎలక్ట్రిక్ మొబిలిటీ మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపుదలకు కే ఎల్ హెచ్ క్యాంపస్‌లో ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ జరిగింది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, ఎనర్జీ ఇంజనీర్ మరియు ఐఐటీ బొంబాయి పూర్వ విద్యార్థి సుశీల్ రెడ్డి విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమై కీలక అంశాలపై చర్చించారు. సౌరశక్తి, ఎలక్ట్రిక్ మొబిలిటీ అవగాహన కోసం ప్రసిద్ధి చెందిన ఆయన “ద సన్ పెడల్ రైడ్” కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. 2016లో భారత్ అంతటా సౌరశక్తితో నడిచే ఎలక్ట్రిక్ సైకిల్‌పై అత్యంత దీర్ఘమైన ప్రయాణం చేసి గిన్నిస్ రికార్డు నెలకొల్పిన ఆయన ప్రస్తుతం 6,000 కిలోమీటర్ల ఎలక్ట్రిక్ కార్ ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఈ యాత్రలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులకు ఎలక్ట్రిక్ వాహనాల ప్రాముఖ్యత, సస్టైనబుల్ ట్రాన్స్‌పోర్ట్ అవసరం వివరించడం ఆయన లక్ష్యం. హైదరాబాద్ దశలో బాచుపల్లి క్యాంపస్‌ను సందర్శించిన ఆయన, భారతదేశంలోని విభిన్న రహదారి పరిస్థితుల్లో ఎలక్ట్రిక్ కార్ ప్రయాణానుభవాలను పంచుకున్నారు. సస్టైనబిలిటీ, నెట్ జీరో లక్ష్యాలు, 1.5ళీ%జ% క్లైమేట్ టార్గెట్ వంటి అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల రూపకల్పన, బ్యాటరీ టెక్నాలజీలు, చార్జింగ్ విధానాలు వంటి ముఖ్యాంశాలపై కేస్ స్టడీలు కూడా చెప్పారు. తరువాత జరిగిన ఇంటరాక్టివ్ లో విద్యార్థులు చురుకుగా పాల్గొని ఈవి మెయింటెనెన్స్, చార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పాలసీలు, బ్యాటరీ సేఫ్టీ వంటి అంశాలపై ప్రశ్నలు అడిగారు. ఈ సెషన్ విద్యార్థుల్లో సస్టైనబుల్ టెక్నాలజీ పై అవగాహన పెంపుదలకు దోహదపడింది. ఈ సందర్భంగా కే ఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఇంజనీర్ కోనేరు లక్ష్మణ్ హవీష్ మాట్లాడుతూ, “నవీకరణ అనేది భూమిని రక్షిస్తూ, ప్రజలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లినప్పుడు అర్థవంతం అవుతుంది. మా విద్యాసంస్థల్లో అలాంటి సృజనాత్మక అనుభవాలను అందిస్తున్నాం. ఇలాంటి ఇంటరాక్షన్‌లు విద్యార్థులను హరిత టెక్నాలజీల దిశగా నడిపిస్తాయి” అన్నారు. క్యాంపస్‌లో తరచుగా నిపుణుల గెస్ట్ లెక్చర్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా. ఎల్. కోటేశ్వరరావు తెలిపారు. విద్యార్థుల్లో అకడమిక్ ఎక్సలెన్స్‌తో పాటు ప్రాక్టికల్ అవగాహన పెంపొందించడే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు ధన్యవాదాలు

**మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి రెడ్డి**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :హోరాహోరీగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ పనితనానికి ప్రజలు ఈ గెలుపుతో పట్టం కట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలన కు ఈ గెలుపు గీటురాయిగా నిలిచిందని కొనియాడారు. నవీన్ యాదవ్ పై దుష్ప్రచారం చేసిన బిఆర్ఎస్ , బిజెపి లకు ప్రజలు కరువుగాల్సి వాత పెట్టారని అన్నారు. గ్లోబల్ ప్రచారాలతో గెలుద్దాం అనుకున్న కేటీఆర్ మాటలను ప్రజలు నమ్మలేదని చెప్పారు. ప్రతిపక్ష నేత కేసిఆర్ ఓటమిని ముందుగానే అంగీకరించి, ఎన్నికల పోరులో అస్త్ర సన్యాసం చేశాడని తెలిపారు. బిజెపి అండతో ప్రజలను మాయ చేసి గెలుద్దామనుకున్న కేటీఆర్ కు ప్రజలు తమ ఓటుతో తన ఆట కట్టించారని విమర్శించారు. రెండు పార్టీలు ఏకమైన కాంగ్రెస్ అభ్యర్థి నీతి, నిజాయితీ, అంకిత భావం ముందు డిపాజిట్ కూడా దక్కలేదని తెలిపారు. కేటీఆర్ ఇప్పటికైనా ముసుగు తీసి తన పార్టీని బిజెపిలో విలీనం చేసుకోవాలని హితోపదేశం చేశారు. మీ స్వార్థ రాజకీయాలకు పార్టీ కార్యకర్తలను బలి చేయవద్దని చెప్పారు. మత రాజకీయాలు చేయాలనుకున్న బిజెపి నాయకులకు ప్రజలు తమ తీర్పుతో దిమ్మ తిరిగేలా చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయంలో అధినాయకుల నుంచి మహిళ కార్యకర్తల వరకు భాగస్వాములు అవ్వడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఊహించని మెజారిటీ అందించి అండగా నిలిచిన జూబ్లీహిల్స్ ఓటర్లందరికి ఆమె ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ డయాబెటీస్ దినోత్సవం



చందానగర్,మేజర్ న్యూస్ :ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని నిర్వహించారు. నల్లగండ్ల సిటిజన్స్ ఆస్పత్రి వారి సౌజన్యంతో చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కువ మంది డయాబెటిస్ వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. ఈ వ్యాధి ఎక్కువగా చైనా, ఇండియా, అమెరికా, ఇండోనేషియా, పాకిస్తాన్, బ్రెజిల్, బంగ్లాదేశ్, రష్యా, మెక్సికో, జపాన్ దేశాలు ప్రపంచంలో మొదటి పది స్థానాల్లో ఉన్నాయన్నారు .ఈ వ్యాధి చాపకింద నీరులా వ్యాపిస్తోందని, దీనివలన ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది చనిపోతున్నారని ఆవేదన చెందారు. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రించ లేకపోవడం వలన ఈ వ్యాధి సోకుతుందని, మూడు రకాలుగా ఉంటుందన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా అన్ని వయస్సుల వారికి మదుమేహం సోకుతుందని చెప్పారు. వ్యాధి లక్షణాలు చర్మం పొడిబారటం, దురద గాయాలు మానకపోవడం, చూపు మందగించడం, అధిక దాహం, ఎక్కువగా మూత్ర విసర్జన, బరువు తగ్గుట తదితర లక్షణాలు కనిపిస్తాయన్నారు. మధుమేహ వ్యాధి ఊబకాయం ఎక్కువగా ఉన్నవారికి అధిక రక్తపోటు ఉన్న వారికి, స్మోకింగ్ చేసేవారికి, శారీరక శ్రమ లేని వారికి, మానసిక ఒత్తిడి ఎక్కువ ఉన్నవారికి, జంక్ ఫుడ్డు తినేవారికి, దుంపకూరలు, వైట్ రైస్, పిండి పదార్థాలు అధికంగా తీసుకునే వారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ అని రామస్వామి యాదవ్ వివరించారు. ఈ వ్యాధి వలన రక్తనాళాలు దెబ్బతిని రక్త ప్రసరణ సరిగా లేకపోవడం వలన చూపు కోల్పోవడం, అరి కాళ్లకు ఇన్ఫెక్షన్ రావడం, మూత్రపిండా లు దెబ్బతినడం, గుండెపోటు పక్షవాతం లాంటి జబ్బులు రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు .అందుకని ఈ వ్యాధిని సైలెంట్ కిల్లర్ అంటారు. ఆరోగ్యమే మహాభాగ్యం కావున వ్యాధి నియంత్రణకు నిత్యం యోగ, నడక, ధ్యానం, పీచు పదార్థాలు ఎక్కువ కలిగిన ఆహారాలు తీసుకోవడం, డ్రై ఫ్రూట్స్, చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులు, సమయపాలన పాటించడం తాజా ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, తాజా పళ్ళు తీసుకొని ఈ వ్యాధిని నియంత్రించవచ్చు అని తెలిపారు .షుగర్ లెవెల్స్ ఫాస్టింగ్ 70-110%ఎమ్జ/సఙ్%, పోస్ట్ లంచ్ 110/160%ఎమ్జ/సఙ్%, బిపి నార్మల్ రేంజ్ 120/ 80 ఉంటే ఈ వ్యాధి నియంత్రణ ఉన్నట్టని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి ఈ షుగరు పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. వ్యాధి లక్షణాలు ఉన్న ఎడల వైద్యుడిని సంప్రదించి సలహాలు సూచనలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. పర్యావరణంలో వస్తున్న మార్పుల వలన ఇండియాలో ముఖ్యంగా హైదరాబాద్ పట్టణంలో ఈ వ్యాధి ఎక్కువగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉమా చంద్రశేఖర్, జనార్ధన్, %వీ ా% నారాయణ, శ్రీనివాస నాయక్, శంకర్ హాస్పిటల్ ప్రతినిధి జాకీర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.